మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. షేర్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 303 | కర్నూలు | మంగళవారం డిసెంబర్ 02 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

విలేకరులు కావలెను




# సూపర్ సిక్స్ పథకాలను సక్సెస్ చేసి చూపాం

**పెన్షన్ల పంపిణీ ఏపిలోనే ఎక్కువ**
**రాష్ట్రాన్ని గాడిలో పెట్టే పనిలో ఉన్నాం**
**అమరావతిని పరుగులు పెట్టిస్తున్నాం**
**గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి**
**మహిళలకు ఉచితబస్సు, సిలిండర్లు ఇస్తున్నాం**
**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో సిఎం చంద్రబాబు**










ఏలూరు,డిసెంబర్1(శ్రీచక్ర) : సూపర్ సిక్స్ పథకాలను సక్సెస్ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పింఛన్లకు ఏపీ కంటే ఏ రాష్ట్రం కూడా ఎక్కువ ఖర్చుపెట్టడం లేదని తెలిపారు. సోమవారం ఏలూరు జిల్లాలోని గోపీనాథపట్నంలో చంద్రబాబు పర్యటించారు. మహిళ నాగలక్ష్మికి పెన్షన్ అందజేశారు. నల్లమాడులో స్టాళ్లను సీఎం, మంత్రులు పరిశీలించారు. అనంతరం ప్రసంగించారు. తాను, తన మిత్రుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఒకే విధంగా ఆలోచిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే పనిలో ఉన్నామన్నారు. సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారని తెలిపారు. గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదని, ఒక మార్పు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనుల వివరాలన్నీ సచివాలయంలో అందుబాటులో ఉండాలని చెప్పారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు ఇస్తే.. అవి అసాధ్యమన్నారు. వాటిని సక్సెస్ చేశాం. 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ. 50వేల కోట్లు ఖర్చు పెట్టాం. ఐదేళ్లలో రూ.1.65లక్షల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదు. ఒకప్పుడు ఒక నెల పింఛను తీసుకోకపోతే వాటిని ఇచ్చేవారు కాదు.

# ఓటమిని కూడా అంగీకరించలేని విపక్షం

**సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమే**
**సభా సమయాల్లో డ్రామాలు వద్దు....**
**విపక్షాలకు ప్రధాని మోడీ చురకలు**




న్యూఢిల్లీ,డిసెంబర్1(శ్రీచక్ర) : బీహార్ పరాజయాన్ని కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ప్రతిపక్ష కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు ఆయన సూచించారు. ఈ మేరకు ప్రతిపక్ష ఇండియా కూటమిపై నరేంద్ర మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా సోమవారం పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సమావేశాల్లో అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. 'సమావేశాలు సజావుగా ముందుకు సాగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలి. సభా సమయాల్లో డ్రామాలు వద్దు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి. దేశ ప్రగతి కోసం పార్లమెంటులో మంచి చర్చలు కొనసాగాలి. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. పరాజయం కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదు. మేము మాత్రం విపక్షాలను కలుపుకొని ముందుకెళ్తాం. దేశాభివృద్ధి కోసం విపక్షాలు కూడా మాతో కలిసి రావాలి. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం సలహాలు, సూచనలు ఇవ్వాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి' అని ప్రధాని పేర్కొన్నారు.బిహార్ ఓటమి నుంచి ఇంకా బయటకు రాలేదంటూ ప్రతిపక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ చురకలంటించారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ఆయన సూచించారు.

# దిత్వా తుఫాన్ ఎఫెక్ట్...

## ఏపీలో భారీ వర్షాలు

విశాఖపట్నం, డిసెంబరు1(శ్రీచక్ర) : దిత్వా తుఫాన్ బలహీనపడి.. ప్రస్తుతం తీవ్ర వాయుగుండంగా కొనసాగ ుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ అధికారులు తెలిపారు. తుఫాను మరింతగా బలహనపడి వాయు గుండంగా మారుతోందని వెల్లడించారు. ఇది ప్రస్తుతం నైరుతీ, పశ్చిమ మధ్య బంగాళాఖాతాలను ఆనుకుని కొనసాగుతోందని వివరించారు. ఈ వాయుగుండం చెన్నై తీరానికి దగ్గరగా.. ఉత్తర దిశగా పయనిస్తోందని తెలిపారు. తుఫాను గంటకు ఐదు కిలోమీటర్ల వేగంతో కదులుతోందని చెప్పుకొచ్చారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. అలాగే ఒకటి, రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని సూచించారు. దిత్వా తుఫాను ప్రభావం దృష్ట్యా ప్రజలు సరైన జాగ్రత్తలు పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ అధికారులు దిశానిర్దేశం చేశారు.




**విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉంది:** మంత్రి గొట్టిపాటి రవికుమార్ : దిత్వా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సముద్ర తీర ప్రాంత జిల్లాల్లో విద్యుత్ సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నారని వివరించారు. ఎలాంటి ఇబ్బంది వచ్చిన ఆదుకునేందుకు విద్యుత్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇవాళ(సోమవారం)ప్రకాశం జిల్లాలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు

# జగన్ ఐదేళ్ల పాలనలో విధ్వంసం

**రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసిన ఘనుడు**
**మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శలు**

నెల్లూరు,డిసెంబర్1(శ్రీచక్ర) : జగన్ హయాంలోని ఐదేళ్లలో ఏపీ అస్తవ్యస్థమైందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధ్వంస పాలనకు జగన్ పాలన సాక్ష్యమని విమర్శలు చేశారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేసిందని ధ్వజమెత్తారు. సోమవారం నెల్లూరు జిల్లాలోని సంగం మండలం గాంధీజన సంఘం గ్రామంలో పర్యటించారు మంత్రి ఆనం. దిత్వా తుఫానును సైతం లెక్కచేయకుండా వర్షంలో పేదల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.ఏపీలో ప్రతీ నెలా ఒకటో తేదీన పండుగ వాతావరణం ఉంటుందని తెలిపారు. కొన్ని లక్షల ఇళ్లను కట్టకుండానే కట్టినట్లుగా చూపించి గత జగన్ ప్రభుత్వంలోని కాంట్రాక్టర్లు డబ్బులు దోచుకున్నారని ఆరోపించారు. ఏపీ ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ నిధులు సమకూర్చుకొని రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 36,937 మంది అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. కూటమి ప్రభుత్వం చెప్పిన మాటకు కట్టుబడి ఉందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం పేదల శ్రేయస్సు కోసం ఎంతగానో కృషి చేస్తోందని తెలిపారు. వీర్లగుడిపాడు బ్రిడ్జి నిర్మాణానికి రూ.25 కోట్ల నిధులను మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంత సీసీ రోడ్లకు రూ.27 కోట్ల నిధులు మంజూరు చేశామని గుర్తుచేశారు. ఏపీలో ఎన్ని విపత్కర పరిస్థితులు వచ్చిన ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్ల పంపిణీ ఆగదని చెప్పుకొచ్చారు.

# జోరుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**నెల్లూరులో వర్షంలోనే మంత్రి నారాయణ పర్యటన**



అమరావతి,డిసెంబర్1(శ్రీచక్ర) : రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. సోమవారం ఉదయం నుంచే గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేపట్టారు. ఈ క్రమంలో ఉదయం 9:00 గంటలకే 62.40 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్ల సొమ్ము అందజేశారు. డిసెంబర్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు రూ.2, 738 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈనెల ఇచ్చే పింఛన్లతో కలిపి రూ.50,76 3 కోట్లు పేదల కోసం కూటమి సర్కార్ ఖర్చు చేసింది.నెల్లూరు జిల్లా 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో మంత్రి నారాయణ, నుడా చైర్మన్ కోటంరెడ్డి పర్యటించారు. జోరు వానలో ఇంటి ంటిటికీ వెళ్లి పెన్షన్లను అందజేశారు. వర్షంలో కూడా తమ ఇంటికి వచ్చి పెన్షన్ అందచేసిన నేతలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెల్లారి ఆరు గంటల నుంచే 68 లక్షల మందికి పెన్షన్ల పంపిణీ జరుగుతోందన్నారు. వర్షంలో కూడా పెన్షన్ పంపిణీకి వచ్చిన మీకే మా ఓటని సంతోషంగా చెప్పారని అన్నారు. తాము ఓటు కోసం రాలేదు ఇచ్చిన మాట కోసం వచ్చామని లబ్ధిదారులకు చెప్పినట్లు మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఏలూరులో ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఏలూరులో 2వ డివిజన్ పరిధిల రామానగర్‌లో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఎమ్మెల్యే పింఛన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బడేటి చంటి.. లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ల డబ్బులు అందజేశారు. ఏలూరు నియోజకవర్గంలో కొత్తగా 32 మందికి నూతన పింఛన్లు మంజూరు చేశారు. 27 మంది వితంతువులకు, ఐదుగురు డయాలసిస్‌తో బాధపడుతున్న పేషెంట్లకు 10 వేల రూపాయలను అధికారులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు ప్రజల కోసమే కష్టపడుతున్నారని తెలిపారు.

# క్రీడాకారులకు స్పీకర్ అభినందనలు

**ఇటీవల వివిధ క్రీడల్లో గెలిచిన వారికి ప్రశంసలు**

న్యూఢిల్లీ,డిసెంబర్1(శ్రీచక్ర) పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభం కాగా, సమావేశాల్లో రాజ్యసభకు డిప్యూటీ చైర్మన్‌గా ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ వ్యవహరించనున్నారు. ఈ సమావేశాల్లో ప్రపంచ కప్పులు సాధించిన మహిళల కబడ్డీ జట్టు, క్రికెట్, అంధుల క్రికెట్ జట్టుకి లోక్‌సభ అభినందనలు తెలిపింది. దేశం తరపున ఆడి గెలిచినందుకు చాలా గర్వంగా ఉందని తెలియజేస్తూ.. ఈ జట్టులకు సభ పక్షాన లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అభినందనలు తెలిపారు. ఈ సమావేశాల్లో ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడుపై, దేశ అంతర్గత భద్రతపై చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే ప్రశ్నోత్తరాల సమయం అజెండా చర్చించడానికి ఈ అంశం లేదని స్పీకర్ తిరస్కరించారు. వాయిదా తీర్మానానికి వ్యతిరేకంగా నిరసిస్తూ ప్రతిపక్ష ఎంపీలు సభలో ఆందోళనకు దిగారు. దీంతో సభ ప్రారంభమైన కొద్దిసేపటికే స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. కాగా, పార్లమెంటు సమావేశాలనుద్దేశించి ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'తొలిసారి పార్లమెంటు సభ్యులైన యువ పార్లమెంటుసభ్యులు చాలా విచారంగా ఉన్నారు. వారి నియోజకవర్గాలను పీడిస్తున్న సమస్యలను వ్యక్తీకరించే అవకాశం వారికి లభించడం లేదు.

శ్రీచక్ర

మంగళవారం డిసెంబర్ 02 2025

## సంపాదకీయం

# ప్రైవేట్ రంగంలో న్యూక్లియర్ ఎనర్జీ..

న్యూక్లియర్ ఎనర్జీ.. వినియోగించే తీరుపై దీని పవర్ ఆధారపడి ఉంటుంది. విధ్వంసానికి వాడితే ప్రపంచం నాశనం అవుతుంది. సద్వినియోగం చేసుకుంటే అనేక దేశాలు అభివృద్ధి చెందుతాయి. యురేనియంతో ఉత్పత్తి చేసే పవర్‌తో విద్యుత్ ధరలు చాలా వరకు తగ్గుతాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీ ఇటీవల ప్రైవేటు సంస్థలుకు న్యూక్లియర్ విద్యుత్ ఉత్పత్తిలో భాగస్వామ్యం అందించే నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం 8?10 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న భారత్ రాబోయే కాలంలో 100 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇది విద్యుత్ బిల్లులు 5,000 నుంచి 500 రూపాయల వరకు తగ్గే అవకాశాన్ని కలిగిస్తుంది.ప్రపంచంలో న్యూక్లియర్ విద్యుత్ ఉత్పత్తిలో చైనా మొదటి, అమెరికా రెండో స్థానంలో ఉండగా, భారత్ మూడో స్థానంలో నిలిచింది. యురేనియం సమృద్ధితో, భారత్ ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ఈ శక్తిని మరింత విశాలపరిచే అవకాశాలు ఉన్నాయి. అమెరికా, కెనడా వంటి దేశాల సంస్థలు భారత్‌లో పెట్టుబడులు పెడితే స్థాయి మరింత పెరుగుతుందని భావిస్తున్నారు.ప్రైవేటీకరణతో న్యూక్లియర్ ఉత్పత్తి పెరిగితే విద్యుత్ తీవ్రంగా సరఫరా అవ్వడం వల్ల పాకిస్తాన్ కు భయాందోళనలు ఏర్పడతాయని నిపుణులు భావిస్తున్నారు. అణు విద్యుత్తుకు అవసరమైన యురేనియం ను తవ్వడానికి, దిగుమతి చేసుకోవడానికి, ప్రాసెస్ చేయడానికి ప్రైవేట్ సంస్థలను అనుమతించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. 2047 నాటికి అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 12 రెట్లు పెంచాలని యోచిస్తోంది. అలా జరిగితే భారతదేశ మొత్తం విద్యుత్ అవసరాలలో 5% అణు విద్యుత్తు ద్వారా తీరుతుంది. అణు విద్యుత్ ప్లాంట్లకు అవసరమైన నియంత్రణ వ్యవస్థ పరికరాలను సరఫరా చేయడానికి ప్రైవేట్ సంస్థలకు అవకాశం కల్పిస్తారట.ప్రభుత్వ డేటా ప్రకారం.. భారతదేశంలో 76, 000 టన్నుల యురేనియం ఉందని అంచనా. ఇది 30 సంవత్సరాల పాటు 10,000 మెగావాట్ల అణు విద్యుత్తుకు ఇంధనంగా సరిపోతుంది. ఈ నేపథ్యంలో భారతదేశం తన ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంచుకోవాల్సి ఉంటుంది. ఇంధన విషయంలో దేశం ఎంతో ప్రగతి సాధించాలి. సోలార్, గ్రీన్ హైడ్రోజన్ వైపు నడవాల్సి ఉంది. అణు ఇంధనంపై కూడా దృష్టి సారించి వేగంగా అడుగులు వేయాలి. అణు విద్యుత్తులో ప్రైవేట్ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. పెట్రోల్, డీజిల్ దిగుమతుల కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. కొత్త ఇంధనాల సహాయంతో దిగుమతులను తగ్గించుకోవచ్చు. ఆ దిగుమతులు తగ్గితే స్వయం సమృద్ధి సాధ్యమవుతుంది. నేడు ప్రపంచమంతా ఖనిజాల గురించే ఆలోచిస్తోంది' అని తాజాగా ప్రధాని వ్యాఖ్యానించారు.బడ్జెట్‌లో ఎక్కువ భాగం ఇప్పటికీ పెట్రోల్, డీజిల్, గ్యాస్ దిగుమతి చేసుకోవడానికే పోతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. సౌర, హైడ్రోజన్, జల, అణుశక్తిలో ప్రధాన విస్తరణలతో పాటు సముద్ర వనరులను ఉపయోగించుకునేందుకు నేషనల్ డీప్ వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్‌నూ ప్రారంభించనట్లు ఆయన ప్రకటించారు.భారత్‌లో అణు విద్యుత్, ఇతర న్యూక్లియర్ పరిశోధనలు పూర్తిగా ప్రభుత్వరంగంలోనే కొనసాగుతున్నాయి. 'అటామిక్ ఎనర్జీ యాక్ట్ -1962' ద్వారా ఈ రంగంలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యాన్ని పూర్తిగా నిషేధించారు. ఈ చట్టం స్థానంలో మోదీ సర్కారు కొత్త చట్టం తీసుకొచ్చి ప్రైవేటు రంగానికి అవకాశం కల్పించాలని నిర్ణయించింది. అందుకోసం డిసెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 'ది అటామిక్ ఎనర్జీ బిల్-2025'ను ప్రవేశపెట్టబోతోంది. అణు విద్యుత్ విభాగంలో ప్రైవేటు రంగానికి అవకాశం కల్పించేలా 2025-26 వార్షిక బడ్జెట్‌లోనే నిర్ణయం తీసుకున్నట్లు గత ఆగస్టులో అణు ఇంధన విభాగం వెల్లడించింది. 'సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్-2010' (సీఎల్ఎన్‌డీ)కి కూడా సవరణలు చేయనున్నారు. ప్రస్తుతం మనదేశంలో ప్రస్తుతం అణువిద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 8,880 మెగావాట్లు ఉంది. దీనిని 2031-32 నాటికి 22,480 మెగావాట్లకు పెంచాలని నిర్ణయించారు. 2070 నాటికి పూర్తిగా కాలుష్యరహిత మార్గాల ద్వారానే (నెట్ జీరో) విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఇంతకుముందు న్యూక్లియర్ భూగర్భ సాంకేతికతపై భారత్ పెరిగిన అసలు శక్తిని చూసి చైనా కూడా ఈ వ్యూహంతో ఇబ్బంది పడుతుందని అంచనా. ఈ కొత్త ప్రణాళిక భారత్‌కు భద్రత, ఆర్థిక వృద్ధికి విప్లవాత్మక మార్గదర్శకంగా నిలుస్తుంది.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పై ఐసిడిఎస్ ఆఫీసు నందు న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు,






ఎమ్మిగనూర్, డిసెంబర్, 1 (శ్రీ చక్ర):-పట్టణంలోని ఐ సి డి ఎస్ ఆఫీసు నందు సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు కుమారి, పి.హేమ, అంగన్వాడీ టీచర్లును ఉద్దేశించి మాట్లాడుతూ వాళ్ళు చేసే సేవలను గురించి వివరించారు. అలాగే అందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. న్యాయవాది లింగమూర్తి ఎయిడ్స్ దినోత్సవం గురించి, అది అంటు వ్యాధి కాదు, కానీ తల్లికి పాజిటివ్ వస్తే అది గర్భం లో ఉన్న పిండంకు సోకుతుంది అని వివరించారు. ఇష్టమైన అనిర్వచనమైన కార్యకలాపాలు జరగకుండా ప్రజలు ప్రతిఒక్కరు బాధ్యత వహించాలని కోరారు. 20 ఏళ్లు ముందు ఎయిడ్స్ మహమ్మారి ఎక్కువగా ఉండేదని దాని నుండి ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి ఆదేశాలు మేరకు అంగన్వాడీ టీచర్లు చాలా కష్టపడి పనిచేసిన విధానం గురించి వివరించారు. ఇప్పుడు కూడా మన దేశం 2వ స్థానంలో ఉంది అని వివరించారు.గ్రామాల్లో ఇప్పటికీ ఇంకా కొంతమంది వ్యక్తులు ఇలాంటి వాటినీ ప్రోత్సహిస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఐసిడిఎస్ మేనేజర్ శఫారున్నిస బేగం మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు కలిసి ఇంకా ఎవరైనా అలాంటి హెచ్ఐవి సోకిన వారు ఉంటే అలాంటివారిని గుర్తించి వారి పట్ల జాగ్రత్త తీసుకుంటామని తెలియచేశారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నుద్దేశించి పలువురు న్యాయవాదులు కృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ,నాగలక్ష్మి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మేనేజర్, ఎమ్మిగనూరు శఫారున్నిస బేగం,బార్ అసోసియేషన్ న్యాయవాదులు లింగమూర్తి,సల్మాన్, పీఎంఆర్ ప్రసాద్, కృష్ణ, కోర్ట్ కానిస్టేబుల్ రామాంజనేయులు, కోర్టు సిబ్బంది, రాజు, మండల న్యాయ సేవాధికర సంస్థ సిబ్బంది మహేశ్వరి, అంగన్వాడీ సూపర్వైజర్లు,అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యాలయం కోసం స్థల పరిశీలన



మంత్రాలయం , డిసెంబర్ 1,(శ్రీచక్ర) : మండల కేంద్రమైన మంత్రాలయంలో తెదేపా కార్యాలయం కోసం మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్రరెడ్డి స్థానిక నాయకులతో కలిసి సోమవారం స్థలాన్ని పరిశీలించారు. నియోజకవర్గం లో తెదేప కార్యాలయం ఉండాలని ఉద్దేశంతోనే నల్ల వంక కు అనుకొని సర్వే నెంబర్ 135,256 ఎకరాల్లో ప్రభుత్వ భూమినిలో స్థల సేకరణను పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు .సర్వేనెంబర్ 135, 256,ఎకరాల్లో ప్రభుత్వ భూమిగా రికార్డుల ఉందని , రెవిన్యూ అధికారులను ఆయన చూపించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ అశోక్ ,ఆర్ఐ జనార్ధన్ స్వామి , వీఆర్వో భీమన్న గౌడ్ , వీఆర్ఏ నరసయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు వరదరాజులు, ఎంపీటీసీ మేకల వెంకటేష్, ఎల్ఎల్సీ డిసి5 వైస్ చైర్మన్ సూగురు నరసింహులు , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ నతనేలు, టిడిపి నాయకులు రాఘవేంద్ర ,రామచంద్ర, మంగలి మల్లి , తదితరులు ఉన్నారు.

## భూసార పరీక్షల ఆవశ్యకత మట్టి నమూనాలపై విద్యార్థులకు అవగాహన






మంత్రాలయం , డిసెంబర్ 1,(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామ సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు నేల ఆరోగ్య , భూసార పరీక్షల ఆవశ్యకత మట్టి నమూనాలపై మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాలీ హెల్త్ కార్యక్రమంలో భాగంగా మట్టి నమూనాలను తీయు పద్ధతిని విద్యార్థులకు చూపించి, భూసార పరీక్ష చేయించుకోవడంలో ఉన్న లాభాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ నాయక్, వైస్ -ప్రిన్సిపాల్ ప్రసాద్ , భూసార పరీక్షా కేంద్ర వ్యవసాయ అధికారులు ఇందుమతి, నవీన, వ్యవసాయా విస్తరణ అధికారి హరి, బనవాసి శాస్త్రవేత్త తేజ పాల్గొన్నారు.

## గూడూరు డివిజన్ ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి...,: బిజేపీ నాయకులు పనబాక.కోటేశ్వరరావు...,



కోట డిసెంబర్ 1 (శ్రీ చక్ర):గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని లేదా గూడూరు డివిజన్ ను జిల్లా కేంద్రగా ప్రకటించాలనిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటేశ్వరరావు అన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రమైన కోట బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూగూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వం గూడూరు రెవిన్యూ డివిజన్ లోని వెంకటగిరి నియోజకవర్గం లోని మండలాలను ముక్కలు ముక్కలుగా చేసి కలవాయి,రాపూరు,సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలోను, బాలాయపల్లి,దక్కిలి,వెంకటగిరి, మండలాల్లో తిరుపతి జిల్లాలోను కలిపి అస్తవ్యస్తంగా చేశారని ఆరోపించారు.ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు గూడూరు పట్టణంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో గూడూరును నెల్లూరు జిల్లాల కలపతామని హామీ ఇచ్చారని,అదేవిధంగా గూడూరు నియోజకవర్గం కోట మండల కేంద్రంలో నారా లోకేష్ బాబు నిర్వహించిన యువగళం పాదయాత్రలో గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారని అయితే అ హామీనీ తుంగలో తొక్కి తిరుపతి జిల్లాలోనే కొనసాగించేలా నిర్ణయం తీసుకోవడం బాధాకరమన్నారు. గూడూరు పాత రెవిన్యూ డివిజన్ ను నెల్లూరు జిల్లాలో కలిపేంతవరకు ఉద్యమిస్తామని బిజెపి నాయకులు హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని గూడూరు పాత రెవిన్యూ డివిజన్ ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కోర్ కమిటీ సభ్యులు గిరిధర్ రెడ్డి కోట సురేష్,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పామంజి కృష్ణయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు అంబరీష్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సాయుధ దళాల ఫ్లాగ్ డే నిధికి విరాళాలు అంద చేయండి

**తనవంతుగా 10,000 రూపాయల విరాళం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**




కర్నూలు, డిసెంబర్ 1 (శ్రీచక్ర): దేశ రక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేస్తున్న సాయుధ దళాల కుటుంబాల సంక్షేమం కోసం ఫ్లాగ్ డే నిధికి విరివిగా విరాళాలు అందచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పిజిఆర్ఎస్ లో అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సైనిక్ వెల్ఫేర్ ఫండుకు తనవంతుగా 10,000 రూపాయలు విరాళం ప్రకటించారు. ప్రతి ఉద్యోగి , అధికారులు కూడా తమ వంతు గా ఆర్థికము గా సహకారం అందించాలని, దేశం కోసం సైనికులు చేస్తున్న త్యాగాలకు కృతజ్ఞతగా ఫ్లాగ్ ఫండ్ కు విరాళాలు అందచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు అనురాధ , కొండయ్య , సైనిక సంక్షేమ అధికారి రత్న రూత్, తదితరులు పాల్గొన్నారు.

## బిసిల సంక్షేమ అభివృద్దే లక్ష్యం

**-సుంకేశ్వరి బిసి (కురువ) కమ్యూనిటి నిర్మాణానికి రూ 15 లక్షలు నిధులు మంజూరు**

**-ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి చేతుల మీదుగా గ్రామస్తులకు అందజేత**



మంత్రాలయం, డిసెంబర్ 1,(శ్రీచక్ర) : బిసి ల సంక్షేమ అభివృద్ధే తమ లక్ష్యమని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో బిసి (కురువ) కమ్యునిటి నిర్మాణానికి రూ. 15 లక్షల 20 వేలు మంజూరైన రాజ్యసభ ఎంపి నిధులలను గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నా నియోజకవర్గం లో బిసిల కు పెద్ద పీట వేయడం జరుగుతుందని తెలిపారు. బిసిల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బిసి లు అన్ని రంగాల్లో ముందుకు పోవాలని సూచించారు. బిసి ల అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కి, వైకాపా మండల అధ్యక్షులు బీంరెడ్డి ని గ్రామస్తులు శాలువ కప్పి భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు. పూజారి బీరప్ప, పూజారి గులేప్ప, పూజారి ముకరప్ప, పూజారి నరసప్ప, పూజారి నాగప్ప, మాజీ ఎంపిటిసి సభ్యులు రఘునాథ్ రెడ్డి, చంద్రప్ప రెడ్డి, సర్పంచ్ ముకరన్న, శ్రీనివాసులు, మల్లయ్య, అయ్యప్ప, నాగిరెడ్డి, అబ్బిలి ఈరన్నాప్ప, గడ్డ ముకరప్ప, వీరేష్, కొలిమి నాగిరెడ్డి, డబ్బ నాగిరెడ్డి, బోడబండ లక్ష్మన్న, కమ్మలదిన్నె బూలప్ప, నారాయణ, ఒంటే నాగిరెడ్డి, ముద్ద రాముడు, పెద్దకడుబూరు మొండి నరసింహులు, లింగన్న, భీమన్న, వీరేష్, నర్సన్న, పెద్ద నరసింహులు, చిన్న నరసింహులు, నాగేంద్ర, ఈరన్నాప్ప తదితరులు ఉన్నారు.

## ఇబ్రహీంపురం గ్రామానికి వెళ్ళే పాత రోడ్డు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం

**-టీడీపీ పట్టణ అధ్యక్షులు వరదరాజు , ఎంపిటిసి మేకల వెంకటేష్**

మంత్రాలయం , డిసెంబర్ 1,(శ్రీచక్ర) : మంత్రాలయంలోనీ రామచంద్రనగర్ కాలనీలో ఉన్న ఇబ్రహీంపుర గ్రామానికి, రైతులు పొలాలకు వెళ్ళేందుకు ఉన్న పాత రోడ్డును సమస్య ను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రాలయం టీడీపీ పట్టణ అధ్యక్షుడు వరదరాజు , ఎంపిటిసి మేకల వెంకటేష్ అన్నారు. సోమవారం టీడీపీ నాయకులతో కలిసి రహదారిని పరిశీలించారు. రైతులు పొలాలకు వెళ్ళేందుకు నల్లవంక నుంచి వెళ్ళాలని ,వర్షాలు వచ్చినప్పుడు నల్లవంక లో మోకాళ్ళ లోతు నీరు చేరడంతో రైతులు పొలాలకు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడిందని, ఈ విషయాన్ని టిడిపి ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఈ రోడ్డు సమస్యను పరిష్కరిస్తామన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ నతనీలు టిడిపి నాయకులు రాజన్న అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి





డోన్, డిసెంబర్ 01(శ్రీచక్ర): డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సోమవారం డోన్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని ఎమ్మెల్యే గారు స్వయంగా పరిశీలించి, రోగులకు అందిస్తున్న సేవలపై వివరాలు సేకరించారు. అత్యవసర చికిత్స విభాగం, ప్రసవ గది, ల్యాబ్ సేవలు, ఫార్మసీ, ఇన్‌పేషెంట్ వార్డులు వంటి విభాగాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను ఎమ్మెల్యే సమీక్షించారు.రోగులు, వారి బంధువులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో సేవలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల్లో ఎక్కడైనా లోపాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, డోన్ ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ఆసుపత్రిలో శుభ్రత, పారిశుధ్య నిర్వహణ, ఔషధాల అందుబాటు, పరికరాల వినియోగం వంటి అంశాలను ఉద్యోగులు నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

## జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి



కర్నూలు,డిసెంబర్ 1 (శ్రీచక్ర): జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకొని వారికి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ. సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం నైపుణ్యం అభివృద్ధి మరియు శిక్షణ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఉద్యోగ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరల్ క్వామర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ శాఖ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలో భాగంగా వివిధ రకాలైన 19 ప్రైవేటు కంపెనీలలో ఉన్న 1350 ఖాళీలను భర్తీ నిమిత్తం కెవిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (ఏ), నరసింహ రెడ్డి నగర్, రైల్వే స్టేషన్ రోడ్, కర్నూలు లో19వివిధ రకాల ప్రైవేటు కంపెనీలలో ఉన్న 1350 ఖాళీలను భర్తీ కొరకు డిసెంబర్ 8వ తేదిన జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది, ఉ.9:30 గం.ల నుండి సా.4గం.ల వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. సదరు జాబ్ మేళా లో పాల్గొనాలనుకునే యువతీ, యువకులు 18 సం.ల నుండి 35 సం.ల లోపు ఉ ండడంతో పాటు పదవ తరగతి నుండి డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా,బిటెక్, పిజి చదివిన వారు జాబ్ మేళాలో పాల్గొని ఉ పాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. అందుకు గాను ముందుగా http://naipunyam.ap.gov.in/ని లింక్ లో సదరు వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. జిల్లా ఉపాధి అధికారిణి దీప్తి గారుమాట్లాడుతూ జాబ్ మేళాను యువత పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలన్నారు. జాబ్ మేళాలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న నంబర్లకు సంప్రదించగ లరని తెలిపారు.× 8374231357 ,63000091 83కార్యక్రమంలో డి ఆర్ ఓ నారాయణమ్మ ఉపాధి కల్పన అధికారి దీప్తి, నైపుణ్య అభివృద్ధి శిక్షణా అధికారి ఆనంద్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో డిసెంబర్ మాసంలో 2,37,733 మందికి రూ.104.32 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ

### లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





కర్నూలు, డిసెంబర్ 01 (శ్రీచక్ర): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద డిసెంబర్ మాసంలో జిల్లాలో అర్హులైన 2లక్షల 37 వేల 733 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.104.32 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా నగరంలోని కృష్ణ నగర్ లో ఉరుకుంద, వడ్డే నాగరాజు లకు వికలాంగుల పెన్షన్, పుల్లమ్మ, చిన్న హుస్సేన్ లకు వృద్ధాప్య పెన్షన్, వసుంధర, లక్ష్మీదేవి లకు వితంతువు పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి వచ్చి అందిస్తున్నారా అని కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.. సొంతంగా ఇళ్ళు లేకపోతే ఇంటి కొరకు ఏమైనా దరఖాస్తు చేసుకున్నారా?? నీటి సమస్య ఏమైనా ఉందా?? అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిఆర్డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## 'అర్జీదారులను పదేపదే తిప్పుకోవద్దు

### క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కారం చూపాలి

### పిజిఆర్‌యస్ సేవల్లో విశ్వసనీయత పెంచాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

కర్నూలు, డిశంబర్ 1 (శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీదారులను పదేపదే తిప్పుకోవద్దని, ఫిర్యాదు ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి, చట్టపరిధిలో పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పిజిఆర్‌యస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ వార్డులకు సంబంధించి 23 అర్జీలు కమిషనర్ స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ఇంచార్జీ



ఎ స్ ఈ శే ష సా ౦౨ ౨, ఇంచార్జి సివి బి.వెంకటరమణ, ప్ర జా రో గ్య అధికారి డాక్టర్ నా గ శి వ ప్రసాద్, ఆర్ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు అధైర్యపడవద్దు

### ఏ.ఆర్.టి. మందులు సక్రమంగా వాడి, జీవితకాలం పెంపొందించుకోండి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి








కర్నూలు డిసెంబర్ 01 (శ్రీచక్ర): హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు అధైర్యపడవలసిన అవసరం లేదని, ఏ.ఆర్.టి. మందులు సక్రమంగా వాడడం ద్వారా జీవితకాలం పెంపొందించుకోవడంతో పాటు, ఆరోగ్యంగా జీవించవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ డే – 2025 సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో హెచ్.ఐ.వి ఇన్సిడెంట్ లు 0.57 శాతం ఉన్నాయన్నారు. 7 వేల మంది ఏ.ఆర్.టి. మందులు వాడుతున్నారన్నారు.. హెచ్.ఐ.వి కి సంబంధించి మంచి మందులు వచ్చాయని అవి వాడినట్లయితే సాధారణ జీవితం గడపవచ్చునన్నారు..హెచ్ఐవి/ఎయిడ్స్ బాధితుల పట్ల సమాజంలో ఎలాంటి వివక్ష, అపోహలు లేకుండా ప్రతి ఒక్కరూ మానవీయతతో వ్యవహరించాలన్నారు.. హెచ్ఐవి పాజిటివ్ వచ్చే అవకాశం ఉందనే వారు ఖచ్చితంగా టెస్ట్ లు చేయించుకోవాలని , ప్రారంభ దశలోనే గుర్తించట్లయితే వెంటనే ట్రీట్మెంట్ తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.భాస్కర్ రాజు, డిసిహెచ్ఎస్ జాఫ్రుల్లా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, డిశంబర్ 1 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఆలూరు దగ్గర ఉన్న అరికెర జిల్లా పరిషత్ హై స్కూల్లో డిజిటల్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ. 1 లక్ష, 95 వేలు మరియు ఆదోని దగ్గర ఉన్న ఆరెకల్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తిరుపతిలో ట్రైనింగ్ ఇప్పించి రూ. 80 వేలు తీసుకొని దయాకర్ మరియు ఇద్దరు వ్యక్తులు కలిసి మోసం చేశారని ఆలూరు కు చెందిన అంజలీ ఫిర్యాదు చేశారు. నాకు తెలియకుండా నా 2 ఎకరాల 80 సెంట్ల పొలాన్ని ఆన్ లైన్ లో ఎక్కించుకొని , నా సంతకం కానీ , నా కుమారుని సంతకాలు గానీ లేకుండానే అధికారులతో కలిసి నా తమ్ముడు చిన్న తిరుపాలు మోసం చేశాడని వెల్దుర్తి కి చెందిన చిన్న పుల్లయ్య ఫిర్యాదు చేశారు. అబ్దుల్ గఫర్ ఖాన్ అనే వ్యక్తి స్టాక్ మార్కెట్లో డబ్బులు పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని చెప్పి రూ. 50 వేలు తీసుకొని మోసం చేసి డబ్బులు ఇవ్వడం లేదని కర్నూల్, కృష్ణానగర్ కు చెందిన నాయుడు ఫిర్యాదు చేశారు.నా 10 ఎకరాల పొలంలో నవభారత్ పామాయిల్ మొక్కలు నాటుదాం అని చెప్పి ఏజెంట్ గా పని చేస్తున్న గొల్ల రమేష్ ఒక మొక్క కు రూ. 200 ప్రకారం మొత్తం రూ. లక్ష రూపాయలు తీసుకొని ఇంతవరకు మొక్కలు నాటలేదు, అమౌంట్ తిరిగి ఇవ్వడంలేదని న్యాయం చేయాలని గూడూరు మండలం, చనుగొండ్ల గ్రామానికి చెందిన గుడిసె గుంటప్ప ఫిర్యాదు చేశారు. నేను దివ్యాంగుడిని, నాకు వ్యాపారం చేసుకోవడానికి లోన్ ఇప్పిస్తానని ఆధార్ కార్డు, ఫోటోలు తీసుకొని, 80 వేల విలువగల మొబైల్ ను నా పేరు మీద రియాజ్ అనే వ్యక్తి తీసుకుని మోసం చేశాడని, అడిగితే ఎవరికి చెప్పకూడదని బెదిరిస్తున్నాడని , ఇఓఎ కట్టడం లేదని, అయితే రికవరీ ఏజెంట్ మాత్రం నాకు వచ్చే పింఛన్ డబ్బులను 8 నెలల నుండి కంతులు కట్టించుకుంటున్నాడని న్యాయం చేయాలని కర్నూలు కు చెందిన రజాక్ భాష ఫిర్యాదు చేశారు. నకిలీ విద్యార్హత , ఫ్యామిలీ మెంబర్స్, సర్టిఫికెట్స్ కి సంబంధించి భాగ్యవతి అనే మహిళ మరో వ్యక్తి తో కలిసి మోసాలకు పాల్పడుతోందని వారిపై చర్యలు తీసుకోవాలని కర్నూలు , గణేష్ నగర్ కు చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సిఐలు శివశంకర్, రామకృష్ణ, రమేష్, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

### ప్రతి ఒక్క అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమర్థవంతమైన సేవలు అందించండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి





కర్నూలు,డిసెంబరు,01 (శ్రీచక్ర): ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని పి.జి.ఆర్.ఎస్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో పి.జి.ఆర్.ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ జిల్లాలో ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వ యంత్రాంగం మరింత బాధ్యతతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పి.జి.ఆర్.ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) ద్వారా ప్రజల నుండి వచ్చిన ప్రతిఒక్క అర్జీపై సమగ్రంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల ఫిర్యాదులపై ఎట్టి పరిస్థితుల్లోనూ బి.యాండ్.ఎస్.ఎల్.ఏ (బియాండ్ స్లా ) కు వెళ్లకూడదు. నిర్ణీత గడువులోపే కేసులు పరిష్కరించేలా ప్రతి శాఖ అధికారి కట్టుబడి ఉండాలి అని అన్నారు. ప్రతి అర్జీదారుని ప్రత్యక్షంగా కలిసే ప్రయత్నం చేసి, వారి సమస్యను పూర్తిగా అర్థం చేసుకుని సమాధానం ఇవ్వాలని సూచించారు. జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా పరిష్కరించడం అధికారుల బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. అందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజల అర్జీలు కేవలం ఫైళ్లుగా కాకుండావారిసమస్యలుగాచూడాలని, ప్రతి కేసు పరిష్కారం ప్రజా సేవకు ప్రతిబింబంగా భావించాలన్నారు. బాధ్యత,క్రమశిక్షణ,పారదర్శకతతో విధులకు కట్టుబడి పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి,స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్ లు అనురాధ , కొండయ్య మొదలగు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గా జరుగుమల్లి. కోటేశ్వరరావు ఎంపిక



కోట డిసెంబర్ 1 (శ్రీ చక్ర):కోట మండలం కర్లపూడి గ్రామానికి చెందిన జరుగుమల్లి కోటేశ్వరరావు ను కోట మండలం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది.ఈ మేర కు గూడూరు లోని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ క్యాంపు కార్యాల యంలో జరుగుమల్లి కోటేశ్వరరావు పార్టీ పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకాన్ని ఉంచి తనను ఎస్సీ సెల్ కోట మండల ఉపాధ్యక్షులుగా నియమించడం పట్ల గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ కు,కోట మండలం తెలుగుదేశం పార్టీ కమిటీ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## మండల జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారిగా అల్లీబాషా బాధ్యతలు



కోట డిసెంబర్ 1( శ్రీ చక్ర): కోట మండల పరిషత్ కార్యాలయం నందు మండల గ్రామ సచివాలయం వార్డు ప్రత్యేక అధికారి గా అల్లి భాష సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.చిల్లకురు మండలం నందు పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ వన్ నుండి పదోన్నతి పొంది మండల గ్రామ సచివాలయం వార్డు ప్రత్యేక అధికారి గా నియమితులైనారు.ఆయన మండలంలో ఉన్న సచివాలయాల పై పర్యవేక్షణ చేస్తూ సచివాలయాలకు సంబంధించిన సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రజలకు,సచివాలయం తరపున అన్ని సేవలు సకాలంలో జరిగేవిధంగా ఉంటుంది.

## ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో..., ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ..,



కోట డిసెంబర్ 1 (శ్రీ చక్ర): కోట పట్టణానికి చెందిన పోలే.రమణయ్య కి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు చేసిన 223815 వేల రూపాయలు అందజేయడం జరిగింది.బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ చేతుల మీదుగా వారికి చెక్కును అందజేయడం జరిగింది.అనంతరం షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ నమ్ముకున్న వారికి తెలుగుదేశం పార్టీ ఎలప్పుడూ వెన్నుదన్నుగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారులైన స్వర్గీయ రమణయ్య కుమార్తె మాధవి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవడం కోసం ఎమ్మెల్యే సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని తెలిపారు.వారు చేసిన సహాయం ఏప్పటికీ మర్చిపోమని ఎమ్మెల్యే సునీల్ కుమార్,షేక్ జలీల్ అహ్మద్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్.నౌషద్ భాష ,ఎంపీటీసీ సభ్యులు దారా.సురేష్,తల్లం. శ్రీనివాసులు,నంద మోహన్,కోట మండలం తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు మీజూరు మధుబాబు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలను వెంటనే నిలుపుదల చేయాలి, సిపిఎం

దేవరపల్లి, డిసెంబరు 01(శ్రీ చక్ర):దేవరాపల్లి, మండల కేంద్రంలో బిల్లలు మెట్ట సమీపంలో బారి వాహనాలుతో చేపాడుతున్న మట్టి తవ్వకాలను వెంటనే నిలుపుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న సోమవారం పిజిఆర్ఎస్ లో పిర్యాదు చేసారు. అనంతరం ఆయన మాట్లాడారు,గతంలో దేవరాపల్లిలో రైతులు తమ సోంత పోలాలకు మట్టి తవ్వుకుంటుఉంటే అనుమతులు లెవంటు వాహనాలను రెవెన్యూ అదికారులు పిర్యాదుతో పోలీసులు రెండు నెలలు పాటు వాహనాలను సీజ్ చేసి పోలీసు స్టేషన్ లో పెట్టి రైతులు కోర్టు నుండి అనుమతి తెచ్చు కు నెంతవరకు వాహనాలు ఇవ్వ లేదని తెలిపారు. ఇప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం కొరకు బారి వాహనాలు పెట్టి మట్టి తర లించుకు పోతుంటే జీరాయి భూములని మేము అనుమతి ఇచ్చామని తహశీల్దార్ చేప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మట్టి తవ్వకాలు చేపట్టిన వారికి ఇచ్చిన అనుమతి ఇచ్చిన పెపర్సు ఎండార్సుమెంటు రూపంలో ఇవ్వాలని లెదంటే వెంటనే మట్టి తవ్వకాలు నిలుపుదలచేయాలని లెదంటే జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని వెంకన్న పిజిఆర్ఎస్లోఇచ్చిన పిర్యా దు లో స్పష్టం చేశారు.



## పింఛన్లు పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు





నర్సీపట్నం, డిసెంబరు 01(శ్రీ చక్ర ):నర్సీపట్నం మండలం అమలాపురంలో సోమవారం ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు లబ్ధిదారులకు సామాజిక పింఛన్ల పంపిణీ చేశారు. స్పీకర్ స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని పింఛన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. స్పీకర్ స్వయంగా ఇంటికొచ్చి పింఛన్లు అందజేయడంతో గ్రామస్తులు, ముఖ్యంగా వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు సూర్య చంద్ర, గొలుగొండ పార్టీ అధ్యక్షులు చిటికెల వేణు గోపాల్ ఎంపీడీఓ శ్రీనువాస్ పలువురు పాల్గొన్నారు..

## డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ముద్రగడ సత్యనారాయణమూర్తి. పలువురు,అభినందనలు





కాజులూరు, డిసెంబర్,1( శ్రీచక్ర)కాజులూరు మండలంలో గ్రామ సచివాలయాలు , వార్డ్ సచివాలయాలకు డిప్యూటీ ఎంపీడీవో గా నియమించిన ముద్రగడ సత్యనారాయణమూర్తి ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో జేయ రాంబాబు ని కలిసి ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు ఆయనని ఆహ్వానించే అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయాలలో కార్యక్రమాలను పర్యవేక్షించే క్రమంలో నిర్ణయించిన వ్యవస్థలోని సేవలు తోపాటు కార్యక్రమాల అమలును పర్యవేక్షించే క్రమంలో మండల స్థాయిలో డిప్యూటి యం.పి.డి.ఓ అధికారులను ప్రభుత్వం నియమించిదని పేర్కొన్నారు ఈ క్రమంలో గతంలో పంచాయతి గ్రేడ్ వన్ సెక్రటరీగా కె. గంగవరం మండలం నందు విధులు నిర్వహించిన యం. సత్యనారాయణ మూర్తి ని కాజులూరు మండలానికి డిప్యూటి యం.పి.డి.ఓ నియమించడం జరిగినదని పేర్కొన్నారు. సోమవారం సత్యనారాయణ మూర్తి పదోన్నతి పై డిప్యూటి యం.పి.డి.ఓ గా విధులలో జాయిన్ అవుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబుకి తన జాయినింగ్ రిపోర్ట్ ను అందజేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాంబాబు డిప్యూటీ ఎంపీడీవో గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ముద్రగడ సత్యనారాయణ మూర్తికి అభినందనలు తెలియజేస్తూ జి ఎస్ డబ్ల్యూ ఎస్ వ్యవస్థలో కీలక పాత్ర వహించాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ మూర్తిని పంచాయతీ కార్యదర్శుల డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులు స్వాగతం పలికి ఆయన మర్యాదపూర్వంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

## నిరుపేదలకు బాసటగా ఎన్టీఆర్ భరోసా

**పార్టీలకు అతీతంగా పింఛన్లు, సంక్షేమం**
**అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
**పింఛన్లు పంపిణీ లో మంత్రి సుభాష్**



రామచంద్రపురం,డిసెంబర్ 1 (శ్రీచక్ర) ఎన్టీఆర్ భరోసా నిరుపేదల బతుకుల్లో ఆసరాగా, అండగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీలేకుండా పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురం పురపాలక సంఘం పరిధిలోని 5, 6 వార్డుల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వారిని ఆప్యాయంగా పలకరిస్తూ క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 17 నెలల కాలంలోనే రూ. 50,763 కోట్లు ఎన్టీఆర్ భరోసా పింఛన్లుగా అందించామన్నారు. ఇది దేశంలోనే అతిపెద్ద నగదు బదిలీ కార్యక్రమంగా అభి వర్ణించారు. పార్టీలకు అతీతంగా పింఛన్లు, సంక్షేమం అందిస్తున్నామని, పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తూ దేశంలోనే ఎక్కువ పెన్షన్ అందించే రాష్ట్రంగా నిలిచామన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేసామన్నారు. స్త్రీ శక్తి , తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు. అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల కడుపు నింపుతున్నామన్నారు. జీఎస్టీ రేట్లు భారీగా తగ్గించి ప్రజలకు మేలు జరిగేలా చేసామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విషప్రచారం చేస్తుందని అన్నారు. ఆ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, డి ఈ శ్రీకాంత్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉ ండవిల్లి శివ, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, పడాల బాబి, చప్పిడి సతీష్, వంపన శ్రీను, ఏసుదాస్, వాసంశెట్టి చంద్రశేఖర్, ఆయా పంచాయతీల సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## వెల్ల పిహెచ్ సి లో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ




రామచంద్రపురం, డిసెంబర్ 1 (శ్రీచక్ర)ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెల్ల, భీమాభాయ్ మహిళా మండలి ఆధ్వర్యంలో వెల్ల గ్రామంలో ర్యాలీ నిర్వహించినారు. ఈసందర్భంగా డాక్టర్ వి స్వాతి భవాని మాట్లాడుతూ హెచ్ఐవి వైరస్ వలన ఈ వ్యాధి వస్తుందని వ్యక్తి యొక్క రోగ నిరోధక శక్తి వ్యాధులతో పోరాడలేని బలహీనంగా మారుతుందని తెలిపారు. ఏ ఆర్ టి సెంటర్ ద్వారా వ్యాధిగ్రస్తులకు చికిత్స, సంరక్షణ ,సహాయం అందిస్తున్నారని తెలిపారు. భీమా భాయ్ మహిళా మండలి కోఆర్డినేటర్ డి అర్జునరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మా సంస్థ ద్వారా పోషకాహారం అందిస్తున్నామని, 116 మందికి ఆరు నెలలకు ఒకసారి బియ్యం, కందిపప్పు, నూనె, చోడి పిండి మొదలగునవి అందిస్తున్నామని, వారి పిల్లలకు న్యూట్రిషన్ అందిస్తున్నామని, ఏ ఆర్ టి సెంటర్ కి వెళ్లడానికి ట్రావెలింగ్ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ అనూష సైకాలజీ కౌన్సిలర్, డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు, డి. వైకుంఠ రావు ఎంపీహెచ్ఈఓ, సూపర్వైజర్ లు గెడ్డం రత్నం, డి రాజేశ్వరి, కమ్యూనిటీ ఆర్గనైజర్ లు వి అనంత కుమారి, డి లోవకుమారి , ఆరోగ్య సిబ్బంది తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు కు ఘన సత్కారంపలువురు అభినందనలు



రామచంద్రపురం,డిసెంబర్ 1 (శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ ,బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావును సచివాలయం, రెవిన్యూ,ఆరోగ్య డ్వాక్రా తదితర సిబ్బంది కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సిబ్బంది గ్రామానికి సర్పంచ్ చేస్తున్న సేవలను కొనియాడుతూ రైతు విభాగంలో రాష్ట్ర స్థాయి బాధ్యతలు స్వీకరించినందుకు సర్పంచ్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికీ తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి ,వి.ఆర్.ఓ. నరహరశెట్టి సత్తిబాబు, వార్డు సభ్యులు చోడిశెట్టి పాండురంగారావు, సచివాలయం రెవిన్యూ పంచాయతీ ఆరోగ్య డ్వాక్రా ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి. ఎస్.సిబ్బంది,కొత్తాల రాంబాబు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ. కూటమి నాయకులతో కలిసి అందజేత





రామచంద్రపురం, డిసెంబర్ 1 (శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, ఉండూరు పి.ఏ.సి.ఎస్.త్రిసభ్య కమిటీ సభ్యులు చోడిశెట్టి వీరభద్రరావు, చాగంటి సతీష్,ఉంగరాల వీర్రాజు,దవులూరి శ్రీను, వార్డు సభ్యులు చోడిశెట్టి పాండురంగారావు తదితర కూటమి నాయకులు అందరూ కలిసి వృద్ధాప్య,అంగ వైకల్యం,వితంత పింఛన్లు అందజేసేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి, వి.ఆర్.ఓ.నరహరశెట్టి సత్తిబాబు, సచివాలయం రెవిన్యూ పంచాయతీ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర



## ప్రభుత్వ కళాశాలలో రంగవల్లి ద్వారా ఎయిడ్స్ అవగాహన విద్యార్థులకు పలు సూచనలు.





రామచంద్రపురం, డిసెంబర్ 1 (శ్రీచక్ర)రామచంద్రపురం ప్రభుత్వ కళాశాలలో "అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం" నిర్వహించారు ఈ సందర్భంగా ఎయిడ్స్ అవగాహన కొరకు విద్యార్థులు రంగవల్లి ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్. రామకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి సత్ప్రవర్తనతో ఉండాలని, కుటుంబం పట్ల బాధ్యతాయుతంగా ,ఆరోగ్య వ్యవహారాలు పట్ల శ్రద్ధతో ఉండాలని ,చెడు అలవాట్లకు, మత్తు పదార్థాలకు దూరంగా విద్యార్థులు జీవితాన్ని కొనసాగించాలని ఇలాంటి ఎయిడ్స్ మహమ్మారుల బారిన పడకుండా మెలగాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి యూపీహెచ్సి హెల్త్ విభాగం నుంచి విచ్చేసిన సూపర్వైజర్ , ఏ.ఎన్.ఎం శేషమని విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు ఏ విధంగా ఉంటాయి, నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆసుపత్రిలో చేసే టెస్టుల గురించి, ఇచ్చే మందుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ ఎన్ .సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, పోస్టర్ ప్రెసెంటేషన్ ,ముగ్గుల పోటీ వంటి కార్యక్రమాల్ని నిర్వహించి విద్యార్థుల్లో ఎయిడ్స్ పట్ల అవగాహన, చైతన్యాన్ని కలిగించే విధంగా ఈ కార్యక్రమాన్ని జరిపించారు . ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.పద్మజ , డాక్టర్ ఎన్వి రమణ, డాక్టర్ పి.సారా, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు రెడ్ క్రాస్ విద్యార్థులు ఎయిడ్స్ అవేర్నెస్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలు పట్టివేత....



జీలుగుమిల్లి డిసెంబర్ 01 (శ్రీ చక్ర) కొవ్వూరు సమీపం లోని ఇసుక ర్యాంప్ ల నుంచి తెలంగాణ కు అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను పట్టుకున్నట్లు ఎస్ ఐ వి. క్రాంతి కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం జీలుగుమిల్లి మండలం లోని దర్భగూడెం సమీపం లో జాతీయ రహదారి పై తెల్లవారు జామున వాహన తనిఖీలు చేస్తుండగా కొవ్వూరు పరిసర ప్రాంతాల ఇసుక ర్యాంప్ ల నుంచి రెండు లారీలలో ఇసుక ను లోడ్ చేసుకొని తెలంగాణ రాష్ట్రానికి వెళ్తుండగా మార్గ మధ్యలో ఆపి తనిఖీ చేయగా సరైన పత్రాలు లేకపోవడం తో లారీలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు...

## శ్రీశైలం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. ప్రసాద్ రావు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ

శ్రీశైలం డిసెంబరు 1 ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.ప్రసాద్ రావు ఆధ్వర్యంలో సోమవారం నాడు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వాహనాల తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ తమ సిబ్బందితో దేశ నలుమూలల నుంచి శ్రీశైలం చేరుకునే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి,వాహనాల యొక్క ధ్రువీకరణ పత్రాలను(వాహనం యొక్క ఆర్సి,ఇన్సూరెన్స్,ఎఫ్.సి. డ్రైవింగ్ లైసెన్స్) పరిశీలించి కాలపరిమితి చెల్లిన వాటికి జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఎయిడ్స్ మహమ్మారి అంతం

**హెచ్ఐవి బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం**

**ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్**






రామచంద్రపురం, డిసెంబర్ 1 (శ్రీచక్ర) ఎయిడ్స్ మహమ్మారి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత లేకుండా వారికి చేయూత, సంరక్షణ అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలో జరిగిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఎయిడ్స్ నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీను మంత్రి సుభాష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఏరియా ఆసుపత్రి నుంచి మెయిన్ రోడ్ మీదుగా రాజగోపాల్ సెంటర్ వరకు చేరుకుని అక్కడ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. హెచ్ఐవి పరీక్ష చేయించుకోండి.. హెచ్ఐవి పట్ల అవగాహన పెంచుకోండి.. సురక్షితంగా ఉండండి అనే నినాదంతో ప్రభుత్వం కార్యచరణ చేపట్టిందన్నారు. ఎయిడ్స్ నిర్మూలనలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉండటం ఆనందకరమన్నారు. భవిష్యత్తులో ఎయిడ్స్ మరణాలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రి ద్వారా 3449 మందికి ఏఆర్టి డ్రగ్స్ ఇస్తున్నామన్నారు. వీరిలో పురుషులు 1425 మంది, మహిళలు 2004 మంది, ట్రాన్స్ జెండర్లు 6, చిన్నపిల్లలు 14 వరకు ఉన్నారన్నారు. వీరందరికీ ప్రభుత్వం ఉచితంగా మందులు సరఫరా చేస్తుందన్నారు. ఎయిడ్స్ నిర్మూలనకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మానవ హక్కులను ప్రోత్సహించడం, పరిరక్షించడం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ చక్రధర్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆర్ జయప్రద, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గొల్లపల్లి కృష్ణ, కంచుమర్తి బాబురావు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పలు నర్సింగ్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణకు అంతే లేదా...

విజయవాడ, డిసెంబర్ 1, ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలి. ప్రజలకు తాము తీసుకుంటున్న నిర్ణయాలను వివరించాలి. గోప్యంగా ఉంచితే అనేక అనుమానాలు బయలుదేరతాయి. రాజధాని అమరావతి విషయంలోనూ ఇదే జరుగుతుంది. గతంలో మొదటిదశలో రైతుల నుంచి సేకరించిన 34 వేల ఎకరాలు, ప్రభుత్వానికి సంబంధించిన భూములు మొత్తం యాభై నాలుగు వేల ఎకరాలున్నాయి. అయితే ఈ యాభై నాలుగు వేల ఎకరాల్లో కేవలం ఏడు వందల ఎకరాలు మాత్రమే మిగిలాయని ప్రభుత్వం చెబుతుంది. మరొకసారి రెండో విడత భూసేకరణకు సిద్ధమయింది. దీంతో అనేక అనుమానాలు ప్రజలు, రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రధాన మీడియాల్లోనూ, సోషల్ మీడియాల్లోనూ అనేక రకాలుగా ప్రచారం జరుగుతుంది. కప్పి ఉంచడం వల్ల రెండో విడత సమీకరణపై పడే అవకాశముంది.రాజధాని పేరుతో సేకరించిన తొలివిడత 54 వేల ఎకరాల్లో రాజధాని ఎక్కడ అన్నది చెప్పాలన్నది ప్రజల నుంచి వినిపిస్తున్న ప్రశ్న. ముంబయి ఛత్రపతి విమానాశ్రయం 1850 ఎకరాల్లో ఉంటే అమరావతికి ఐదు వేల ఎకరాలు ఎందుకన్న ప్రశ్న తలెత్తుంది. పైసా తీసుకోకుండా రాజధాని కోసం రైతులు భూములు ఇస్తే పప్పు బెల్లాలుగా ఇష్టమొచ్చినట్లు పంపిణీ చేయడం ఏంటన్న ప్రశ్న తలెత్తుంది. ఇంజినీరింగ్ కళాశాలలకు ఎకరం యాభై లక్షలకు కేటాయించినా కనీసం రాజధాని రైతుల పిల్లలకు ఆ కళాశాలల్లో రాయితీ కూడా ఇవ్వడం లేదు. తామిచ్చిన భూముల్లోనే తమపై పెత్తనం ఎందుకని కొందరు రైతులు ప్రశ్నిస్తున్నారు. మొదటి దశలో 25 గ్రామాల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు. 29 వేల మంది రైతులు భూములు ఇచ్చారు. వారికి ఇచ్చిన ప్లాట్లకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం ఎందుకు సిద్ధమవ్వాలని వారు ప్రశ్నిస్తున్నారు.ఒకవైపు తమ సమస్యలు పదకొండేళ్ల నుంచి అలాగే ఉన్నా, మరికొందరిని బలి చేయడానికి ఎందుకు నిర్ణయాలు తీసుకుంటారని రాజధాని రైతులు ప్రశ్నిస్తున్నారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు కూడా ఇదే ప్రశ్నను లేవనెత్తారు. రాజధానికి రెండో విడత భూసమీకరణకు భూములిచ్చి తొలి విడత ఇచ్చిన రైతులకు అన్యాయం చేయవద్దని ఆయన కోరుతున్నారు. అసలు యాభై నాలుగు వేల ఎకరాలకు ఎవరెవరికి ఇచ్చారని శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా ఒకటి అభివృద్ధి జరిగిన తర్వాత మరొక దానిని అభివృద్ధి చేయడం కోసం సేకరించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ పనిచేయకుండా రాజధాని నిర్మాణానికి ఎన్ని వేల ఎకరాలు కావాలో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.మొదటి దశలో ఇచ్చిన భూముల్లో డిజైన్లు వేసి రాజధాని నిర్మాణానికి ఓకే అని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు తాజాగా మలి విడత భూసమీకరణకు తాము ఎందుకు సహకరించాలన్న ప్రశ్న రైతుల నుంచి సూటిగా వినిపిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం పారదర్శకంగా రాజధాని భూముల విషయంలో వ్యవహరించాలని కోరుతున్నారు. అలాగని ముందుకు వెళితే తాము న్యాయస్థానాలను ఆశ్రయించక తప్పదని వడ్డే శోభనాద్రీశ్వరరావు లాంటి రైతు సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు. ఏ రాష్ట్రంలోనైనా విమానాశ్రయం ముప్పయి నుంచి నలభై కిలోమీటర్ల దూరంలో ఉంటుందని, కానీ రాజధాని నడిబొడ్డులో విమానశ్రయం నిర్మాణం అవసరమా? ఇక గన్నవరం విమానాశ్రయాన్ని ఏం చేయనున్నారో చెప్పాలంటూ నిలదీస్తున్నారు. మొత్తం మీద రెండో విడత భూసమీకరణ మాత్రం ప్రభుత్వానికి అంత తేలికగా కనిపించడం లేదు.అమరావతి రెండో విడత ల్యాండ్ పూలింగ్ వద్దని కాంగ్రెస్ పార్టీ ఏపీ చీఫ్ షర్మిల స్పష్టం చేసారు. రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ మాఫియా జరుగుతోందన్నారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె మొదటి దశలో 25 గ్రామాల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు.. 29 వేల మంది రైతులు భూములు ఇచ్చారు. ఇది కాకుండా ప్రభుత్వ భూములు కలుపుకునే 54 వేల ఎకరాలు ఉందన్నారు. 11 ఏళ్లుగా అమరావతికి రూపు లేదు. ఒక్క కిలోమీటర్ అభివృద్ధి కూడా జరగలేదు. 54 వేల ఎకరాల్లో అమరావతి నిర్మాణం జరిగినట్లు బిల్డప్ ఇస్తున్నారని ఆరోపించారు. తీసుకున్న 54 వేల ఎకరాల సంగతి ఏంటి ? మీరు చెప్పిన అభివృద్ధి ఎక్కడ ? రెండో విడత భూములు 16 వేల ఎకరాలు ఇప్పుడు ఎందుకో చెప్పాలని డిమాండ్ చేసారు. అమరావతి రైతులను చంద్రబాబు బెదిరిస్తున్నారని.. అమరావతి అంతర్జాతీయ నగరం కావాలంటే రెండో విడత కావాలని బ్లాక్ మెయిల్ చేస్తున్నరని మండిపడ్డారు. అమరావతి మున్సిపల్ సిటీగా కావాలా...గ్లోబల్ సిటీగా కావాలని అడగడం విడూరం ప్రపంచంలోనే గ్లోబల్ సిటీ అన్నప్పుడు మున్సిపాలిటీ అని అర్థం కాలేదా అని ప్రశ్నించారు. 29 వేల మంది రైతులను మీరు వెన్నుపోటు పొడుస్తున్నారు.. 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల భూములకు విలువ లేనట్లు మాట్లాడుతున్నారు. రెండో విడత భూములు ఇవ్వక పోతే.. అమరావతి రాజధాని కాదు అని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. మొదటి దశ భూములకు విలువ ఉండాలి అంటే రెండో విడత ఇవ్వాలి అనడం దుర్మార్గమన్నారు. రెండో విడత భూములు ఇవ్వకపోతే రాజధాని నిర్మాణం జరగదా ? 29 వేల మంది రైతులు మిమ్మల్ని ఏమనుకోవాలి ? మంత్రి నారాయణ కేవలం 700 వందల ఎకరాలు మాత్రమే మిగిలింది అని చెప్పారట .. 54 వేల ఎకరాల్లో 700 ఎకరాలు మిగలడం ఏంటని ప్రశ్నించారు. చేసిన భూ కేటాయింపులకు ఎంత ఆదాయం...ఎన్ని ఉద్యోగాలు వస్తాయి ? ఈ వివరాలు అన్ని ఎందుకు దాచి పెడుతున్నారో చెప్పాలన్నారు. ప్రపంచ దేశాల్లో ఒలంపిక్స్ నిర్వహించిన బీజింగ్,లండన్ దేశాల్లో చూస్తే 150 ఎకరాల్లో దాటలేదు. ఇక్కడ స్పోర్ట్ సిటీకి 2500 ఎకరాలు ఎందుకో చెప్పాలన్నారు. విశాఖ అవిఎ సమ్మిట్ లో వచ్చిన పెట్టుబడులు 13 లక్షల కోట్లు ఇందులో 90 శాతం విశాఖలోనేనని గుర్తు చేశారు. మొదటి విడత రైతులకు న్యాయం చేయని వాళ్ళు..రెండో విడత రైతులకు ఎలా చేస్తారో చెప్పాలన్నారు. రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత అయినప్పుడు ఇన్ని లక్షల కోట్లు ఎందుకు అప్పు చేస్తున్నారు ? . సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అని చెప్పి భూములు ఎందుకు అమ్మాలని చూస్తున్నారు వెంటనే శ్వేత పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు కూడా ల్యాండ్ పూలింగ్ ను వ్యతిరేకించారు. అమరావతి రాజధాని అభివృద్ధిని 'మెగా సీరియల్'లా నడుపుతూ రైతుల భూములపై దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, అమరావతికి అసలైన 'విలన్' చంద్రబాబు నాయుడేనన్నారు.

# పిఠాపురంలో నిండా మునిగిన అధికారులు

కాకినాడ, డిసెంబర్ 1, పిఠాపురం మున్సిపాల్టీలో ఇంజనీరింగ్ అధికారులపై చర్యలకు ప్రభుత్వం ఆదేశం.. వైసీపీ నేతల మాటలు విని నిండా మునిగారా..?ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తోన్న పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం మున్సిపాలిటీలో అవినీతి అధికారులపై చర్యలకు ఆదేశించింది ప్రభుత్వం.. గత వైసీపీ పాలనలో జరిగిన అవినీతిపై విచారణ చేసిన అధికారులకు అక్రమాల దోపిడీ బట్టబయలయ్యింది.. దీంట్లో భాగంగా కొందరు అధికారులపై చర్యలకు ఉపక్రమించారు ఉన్నతాధికారులు.. పిఠాపురం మున్సిపాలిటీలో గత పాలకులను నమ్మి పనిచేసిన పాపానికి కొంత మంది అధికారులు నిండా మునిగిపోయిన పరిస్తితి కనిపిస్తోంది.. పిఠాపురం మున్సిపాల్టీలో గతంలో ఇక్కడ పనిచే సిన ఇద్దరు డీఈలతోపాటు, ముగ్గురు ఏఈలపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. విజిలెన్స్ అధి కారులు ఇచ్చిన నివేదికపై అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వైసీపీ హయాంలో జరిగిన పాపాలకు ఇప్పుడు అధికారులు బలవ్వడం స్థానికంగా సంచలనంగా మారింది.పిఠాపురం మున్సిపాలిటీలో అవినీతికి అంతే లేదని ఆరోపణలు వెల్లువెత్తాయి.. చేయని పనులకు బిల్లులు పెట్టుకుని దోపిడీ పర్వానికి పాల్పడ్డారని ప్రజలు ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న నాథులు లేని పరిస్థితి కనిపించింది.. వేయని తాగునీటి పైపులైను వేసినట్లుగా చూపించి బిల్లులు డ్రా చేయడం, వేయని రోడ్లు వేశామని బిల్లులు సృష్టించి కాజేయడం వంటి ఆరోపణలు ఇక్కడ పనిచేసిన అధికారులపై తీవ్రంగా ఉంది.. వైసీపీ పాలనలో పిఠాపురం మున్సిపాల్టీలో 14వ ఆర్థిక సంఘం నిధులకు సంబందించి జరిగిన అభివృద్ధి పనుల్లో సుమారు రూ.7 కోట్ల నిధులు గోల్‌మాల్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తగా ఆ ఆరోపణలు, ఫిర్యాదులు అన్నీ బుట్టదాఖలు అయ్యాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక, పైగా పిఠాపురం ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ గెలిచాక అందరిలోనూ భయం మొదలయ్యింది.. పిఠాపురం పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి పేరిట అనేక అవకతవకలు జరిగినట్లు విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. వీటిలో ముఖ్యంగా జగ్గయ్యచెరువు కాలనీ, డ్రైవర్స్ కాలనీతోపాటు, మాధవపురం రోడ్డులోని మున్సిపాల్టీకి చెందిన ప్రాంతంలో జరిగిన పనుల్లో లోని భారీ అవకతవకలను విజిలెన్స్ అధికారుల కమిటీ గుర్తించింది. గుడ్డిగా పనులు చేసి, బిల్లులు మంజూరు చేసారని. అన్ని తెలిసి అధికారులు వ్యవహరించారని నిర్ధారించింది. ఏకంగా రూ.30 లక్షల నిధులకు అసలు పనులు జరగలేదని, అయినప్పటికీ ఆ నిధులను డ్రా చేసినట్లు తేల్చింది. వీటితోపాటు పనులు నాసిరకం, ఇష్టానుసారంగా నిధుల దుర్వినియోగం జరిగాయని విజిలెన్స్ లో స్పష్టం చేసింది. ఈ అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.1339 ని విడుదల చేసింది. నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఇంజనీరింగ్ అధికా రులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.పిఠాపురం మున్సిపాల్టీలో డీఈలుగా పనిచేసిన భవానీ శంకర్, ఎమ్.టి.హుస్సేన్ పాటు, ఏఈలుగా పనిచేసిన వంశీ అభిషేక్, నరసింహ రావు, రత్నవల్లిలపై ప్రభుత్వం చర్యలకు ఆదే శించింది. వీరు పనిచేసిన కాలంలో జరిగిన పనుల్లో భారీ అవకతలను విజిలెన్స్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో స్పష్టంగా పేర్కొంది. 184 పేజీలతో కూడిన ఆ నివేదికతో కలిపి ప్రభుత్వం అధికారులపై చర్యలు తీసుకోవాలని తాజాగా జీవో జారీ చేసింది. ఆరోపణలను ఎదుర్కొంటున్న ఈ అధికారులంతా ప్రస్తుతం వేరే చోట్ల పనిచేస్తున్నారు.అప్పట్లో పిఠా పురంలో ఉన్న వైసీపీ నేతల అండతో వీరంతా ఇష్టా నుసారంగా అవకతవకలకు ఆజ్యం పోశారు. ముఖ్యంగా వైసీపీ అనుకూల కాంట్రాక్టర్లకు మేలు చేసేందుకు గు గుడ్డిగా ఎమ్ బుక్ లను చేయడం. బిల్లులు డ్రా చేసేందుకు అనుకూలంగా సంతకాలు చేశారు. జరగని పనులకు కూడా జరిగినట్లుగా చూపించి నిధులు డ్రా చేసి అడ్డంగా బుక్కయ్యారు. గతంలో దీనిపై పిఠాపురం టీడీపీ కౌన్సిలర్లు పలుమార్లు కౌన్సిల్ సమావేశాల్లో చర్చించడం, అధికారుల దృష్టికి తీసుకెళ్లడం చేసినప్పటికీ, అప్పట్లో వైసీపీ అండతో వీరంతా లెక్క చేయకుండా పని చేశారు. ప్రస్తుతం ఆ పర్యవసనాలను ఎదుర్కొంటున్నారంటున్నారు.

# ఇక పెరిగేది ఎప్పుడూ...

విశాఖపట్టణం, డిసెంబర్ 1,దేశంలో బీజేపీకి బలమైన నాయకత్వం ఉంది. మోదీ, అమిత్ షా వంటి వారు ఎప్పటికప్పుడు రాజకీయ వ్యూహాలను రచించుకుంటూ పార్టీని అన్ని రాష్ట్రాల్లో గెలుపు దిశగా తీసుకెళుతున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ మాత్రం మోదీ, అమిత్ షా చేతుల్లో లేదని వారికీ అర్థమయింది. ఇక్కడ రాష్ట్ర స్థాయి నేతలు ఎవరూ పెద్దగా పార్టీని బలోపేతం చేసే ప్రయత్నం చేసేందుకు ప్రయత్నించరు. గత కొన్ని దశాబ్దాల నుంచి బీజేపీకి ఏపీలో పట్టు లేదు. ఒంటరిగా పోటీ చేస్తే సింగిల్ డిజిట్ ఓటింగ్ శాతానికి మాత్రమే పరిమితమవుతుంది. అందుకే టీడీపీ, జనసేన అండతోనే పార్లమెంటు స్థానాలయినా, అసెంబ్లీ సీట్లయినా గెలిచింది. బీజేపీ నేతలు తమ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు ఇప్పటి నుంచి కాదు ఎప్పటి నుంచో వినిపిస్తున్నాయి.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు కానీ, విభజన తర్వాత కానీ బీజేపీ ఏపీలో ఏదైనా బలపడిందా? అంటే లేదనే సమాధానమే వస్తుంది. పోనీ నాయకత్వం సరైనది లేదా? అంటే ఎందుకు లేరు.. ముప్పవరపు వెంకయ్య నాయుడు నుంచి కంభపాటి హరిబాబు, సోము వీర్రాజు, పురంద్రీశ్వరి.. నేడు మాధవ్ ఇలా రాజకీయాల్లో పట్టున్న వారే. కొంత జనాకర్షణ కలిగిన నేతలే. సామాజికవర్గం అండగా ఉన్న లీడర్లే. కానీ ఏ నియోజకవర్గంలోనూ ఒంటరిగా గెలిచేటంతగా పార్టీని తీసుకెళ్లలేకపోవడానికి కారణాలపై ఇంత వరకూ కమలం పార్టీలో అంతర్మథనం జరగలేదు. పొరుగున ఉన్న తెలంగాణలో ఒంటరిగా బీజేపీ బలపడుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఇంత వరకూ ఒక్క పర్సెంట్ కూడా ఎదగలేదన్నది యదార్థం.దీనిపై కేంద్ర నాయకత్వం కూడా ఒకింత సీరియస్ గానే ఉందని తెలిసింది. కేంద్ర మంత్రి పదవులు, రాష్ట్రంలో మంత్రి పదవులు, గవర్నర్ గిరీ కట్టపెట్టినా ఏ మాత్రం ఫలితం ఎందుకు ఉండలేదని జాతీయ స్థాయి నాయకత్వంలో చర్చ ప్రారంభమయినట్లు తెలిసింది. ఎప్పటికీ ఇతరులపై ఆధారపడి ఎన్నేళ్లు రాజకీయాలు చేయాలన్న అసహనం కూడా అగ్రనాయకత్వం వ్యక్తం చేస్తున్నట్లు కనపడుతుంది. అందుకే బీజేపీ కేంద్ర నాయకత్వం ఏపీని తమ జాబితా నుంచి తొలగించినట్లేనని భావిస్తుంది. అలాగని పార్టీని పూర్తిగా వదిలేయడం మంచిది కాదని, త్వరలోనే కేంద్ర నాయకత్వం రాష్ట్ర నాయకులను పిలిచి క్లాస్ పీకే అవకాశాలు కూడా లేకపోలేద న్నది హస్తిన వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. మరి ఇప్పటికైనా బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో కదలిక వస్తుందా? లేదా? అన్నది చూడాలి.

# స్పోర్ట్స్ న్యూస్

## హర్షిత్ రాణాకే క్రెడిట్.. కోహ్లీ భవిష్యత్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన టీమిండియా బ్యాటింగ్ కోచ్..!







దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో భారత జట్టు విజయం సాధించింది. బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ హర్షిత్ రాణా పాత్రపై ప్రశంసలు కురిపించారు. హర్షిత్ స్పెల్ మ్యాచ్‌ను మలుపు తిప్పిందని సితాన్షు తెలిపారు. హర్షిత్ తన ఓవర్‌లోనే ర్యాన్ రికెల్టన్, క్వింటన్ డి కాక్‌లను అవుట్ చేశాడు. ఆ తర్వాత డెవాల్డ్ బ్రెవిస్‌ను పెవిలియన్‌కు పంపాడు. హర్షిత్ పది ఓవర్లలో 65 పరుగులు ఇచ్చి మూడు కీలక వికెట్లు పడగొట్టాడు. తొలి వన్డేలో దక్షిణాఫ్రికాను 17 పరుగుల తేడాతో ఓడించి మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. రాంచీలోని జేఎస్‌సీఏ ఇంటర్నేషనల్ స్టేడియం కాంప్లెక్స్‌లో జరిగిన మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్, విరాట్ కోహ్లీ సెంచరీ, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్ అర్ధ సెంచరీలతో కదం తొక్కడంతో 50 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 349 పరుగులు చేసింది.దక్షిణాఫ్రికా 49.2 ఓవర్లలో 332 పరుగులకు ఆలౌట్ అయింది. మాథ్యూ బ్రీట్జ్కే (72), మార్కో జాన్సెన్ (70), కార్బిన్ బాష్ (67) అర్ధ సెంచరీలు చేశారు. భారత్ తరఫున కుల్దీప్ యాదవ్ నాలుగు వికెట్లు పడగొట్టగా.. హర్షిత్ రాణా మూడు వికెట్లు తీశాడు. అర్ష్‌దీప్ సింగ్‌కు రెండు వికెట్లు, ప్రసిద్ధ్ కృష్ణకు ఒక వికెట్ దక్కింది. హర్షిత్ ప్రదర్శనను కోటక్ ప్రశంసించాడు. ప్రారంభంలో వికెట్లు పడగొట్టకపోతే.. 350 పరుగుల లక్ష్యాన్ని భారత్ కాపాడుకోవడం అంత సులభం కాదని తెలిపాడు. తొలి వికెట్లు తీసినందుకు హర్షిత్‌కు చాలా క్రెడిట్ దక్కుతుందని పేర్కొన్నారు. మొదటి రెండు నుంచి ఐదు ఓవర్ల వరకు కూకబుర్రా బంతి నుంచి స్వింగ్ లభిస్తుందని.. దాన్ని అతను పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడని తెలిపాడు. ఈ పిచ్‌పై 350 పరుగులు మంచి స్కోరేనని.. కానీ మంచు భారీగా ఉండడంతో బౌలర్లు బంతిని సరిగ్గా పట్టుకోలేకపోయారని తెలిపాడు.బంతి నేరుగా బ్యాట్‌పైకి వచ్చిందని చెప్పుకొచ్చాడు. మ్యాచ్‌లో హర్షిత్‌కు క్రెడిట్ ఇవ్వాల్సిందేనని.. ఎందుకంటే ప్రారంభంలో వికెట్లు తీసుకోకపోతే.. మ్యాచ్‌ను కాపాడుకోవడం కష్టమయ్యేదని చెప్పాడు. 50 ఓవర్ల క్రికెట్‌లో కోహ్లీ ఫిట్‌నెస్, ఫామ్ బాగుందని.. అతని వన్డే భవిష్యత్తుపై ఎలాంటి ఊహాగానాలు ఉండకూడదని సితాన్షు అభిప్రాయం వ్యక్తం చేశారు. కోహ్లీ భవిష్యత్తు గురించి చర్చ ఎందుకు జరుగుతుందో తనకు అర్థం కావడం లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. 'మనం దీని గురించి ఎందుకు ఆలోచించాలో నాకు నిజంగా అర్థం కావడం లేదు. అతను ఇంత బాగా బ్యాటింగ్ చేస్తున్నాడు. మనం అతని భవిష్యత్తు గురించి ఎందుకు మాట్లాడాలి? అతను ప్రదర్శన ఇస్తున్న విధానం, అతని ఫిట్‌నెస్ ఎలా ఉందో, దేని గురించి కూడా ఎలాంటి ప్రశ్న లేదు. అతను ఇలాగే బ్యాటింగ్ చేస్తూనే ఉన్నంత కాలం.. వేరే దేని గురించి మాట్లాడటంలో అర్థం లేదు' అంటూ సితాన్షు స్పష్టం చేశారు.

## వివాదంలో హర్షిత్ రాణా.. సఫారి బ్యాటర్‌పై నోరు పారేసుకున్న భారత ఆటగాళ్లు!

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, స్టార్ పేసర్ హర్షిత్ రాణా వివాదంలో చిక్కుకున్నారు. మైదానంలో తమ భావోద్వేగాలను అదుపు చేసుకోలేక ప్రత్యర్థి ఆటగాడిపై నోరు పారేసుకున్నారు. సౌతాఫ్రికాతో రాంచీ వేదికగా ఆదివారం జరిగిన తొలి వన్డేలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ (120 బంతుల్లో 11 ఫోర్లు, 7 సిక్స్‌లతో 135) సెంచరీతో సత్తా చాటడంతో భారత్ 17 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించిన సంగతి తెలిసిందే.అయితే ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ ఔటైన తర్వాత హర్షిత్ రాణా, విరాట్ కోహ్లీ చేసుకున్న సంబరాలు వివాదాస్పదమయ్యాయి. ముఖ్యంగా హర్షిత్ రాణా ప్రత్యర్థి ఆటగాడి పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ సెండాఫ్ ఇవ్వగా.. అతనికి కోహ్లీ వత్తాసు పలికాడు. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లోనే హర్షిత్ రాణా అద్భుతమైన బౌలింగ్‌తో రెండు వికెట్లు తీసాడు. స్టన్నింగ్ డెలివరీలతో ర్యాన్ రికెల్టన్(0), క్వింటన్ డికాక్(0)లను డకౌట్‌గా పెవిలియన్ చేర్చాడు.ఆ వెంటనే ఓపెనర్ ఎయిడెన్ మార్క్‌రమ్‌ను అర్ష్‌దీప్ సింగ్ ఔట్ చేయడంతో సౌతాఫ్రికా 11 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో



క్రీజులోకి వచ్చిన డెవాల్డ్ బ్రెవిస్ దూకుడుగా ఆడాడు. తనదైన బ్యాటింగ్‌తో సిక్సర్లు బాదాడు. ముఖ్యంగా హర్షిత్ రాణా బౌలింగ్‌లో అతను కొట్టిన నోలుక్ సిక్స్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా మారింది. దాంతో అసహనానికి గురైన హర్షిత్ రాణా.. అతనికి కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు.తాను వేసిన 22వ ఓవర్‌లో వరుసగా మూడు బంతులు డాట్ చేసాడు. ఒత్తిడికి గురైన డెవాల్డ్ బ్రెవిస్(37) నాలుగో బంతికి చెత్త షాట్‌తో రుతురాజ్ గైక్వాడ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దాంతో హర్షిత్ రాణా ఎగిరి గంతేసాడు. పెవిలియన్ వైపు నడుస్తున్న డెవాల్డ్ బ్రెవిస్‌పై నోరు పారేసుకున్నాడు. క్రీజు నుంచి వెళ్లాలని సైగలు చేస్తూ సెండాఫ్ ఇచ్చాడు. కోహ్లీ కూడా అతనికి వత్తాసు పలుకుతూ అతిగా సంబరాలు చేసుకున్నాడు. యువ ఆటగాడైన బ్రెవిస్ పట్ల ఇలా వ్యవహరించడం సరికాదని కామెంటేటర్లు అభిప్రాయపడ్డారు.ఐసీసీ రూల్స్ ప్రకారం బ్యాటర్ ఔటైన తర్వాత అతిగా ప్రవర్తించడం నేరం.ఇప్పటికే ఐపీఎల్‌లో ఫ్లయింగ్ కిస్ సెలెబ్రేషన్స్‌తో హర్షిత్ రాణా ఓ మ్యాచ్‌లో నిషేధాన్ని ఎదుర్కొన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోనూ బ్యాటర్లను రెచ్చగొట్టేలా అసభ్యకర సైగలు చేస్తున్నాడు. తాజా ఘటనతో హర్షిత్ రాణాపై మ్యాచ్ రిఫరీ చర్యలు తీసుకునే ఛాన్స్ ఉంది. అతని మ్యాచ్ ఫీజులో కోత విధించడం లేదా డీమెరిట్ పాయింట్స్ కేటాయించడం, మందలించడం వంటి చర్యలు తీసుకోవచ్చు. విరాట్ కోహ్లీని కూడా మ్యాచ్ రిఫరీ హెచ్చరించే అవకాశాలు ఉన్నాయి.

## 'సచిన్‌ను దాటాడంటేనే..': గవాస్కర్ ఏమన్నారో తెలుసా?

రాంచీలో ఆదివారం దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీ బాదాడు. ఇది విరాట్ కోహ్లీకి వన్డే కెరీర్లో 52వ సెంచరీ. ఈ శతకంతో ఓ ఫార్మాట్లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ నిలిచాడు. ఇంతకుముందు ఈ రికార్డు సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది. టెండూల్కర్ టెస్టుల్లో 51 సెంచరీలు చేశారు. భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ విరాట్ కోహ్లీని



ప్రశంసిస్తూ.. అతడు వన్డే ఫార్మాట్లో గొప్ప ఆటగాడని కొనియాడారు.జియోహాట్‌స్టార్‌లో సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ.. "విరాట్ కోహ్లీతో కలిసి ఆడిన, అతడికి వ్యతిరేకంగా ఆడిన వారందరూ కోహ్లీ వన్డేల చరిత్రలోనే గొప్ప ఆటగాడు అని అంగీకరిస్తారు. రికీ పాంటింగ్ కూడా అతడిని అత్యంత గొప్పవాడు అని పిలిచారు. ఆస్ట్రేలియా వారి నుంచి ప్రశంసలు పొందడం చాలా కష్టం. మీరు సచిన్‌ను అధిగమించినప్పుడు ఈ మనిషి ఎక్కడ నిలబడ్డాడో మీకు తెలుస్తుంది." అని గవాస్కర్ పేర్కొన్నారు.ఆస్ట్రేలియాపై జరిగిన 3 వన్డేల సిరీస్‌లో మొదటి 2 మ్యాచ్‌లలో విరాట్ కోహ్లీ విఫలమయ్యాడు. రెండు మ్యాచ్‌లలోనూ విరాట్ కోహ్లీ డకౌట్ అయ్యాడు. కోహ్లీ కెరీర్లో ఇలా జరగడం ఇదే మొదటిసారి. వరుసగా రెండు వైఫల్యాల తర్వాత విరాట్ కెరీర్‌పై ఊహాగానాలు మొదలయ్యాయి. కొంతమంది క్రికెట్ నిపుణులు అతడిని వన్డే ఫార్మాట్‌కు కూడా గుడ్‌బై చెప్పాలని సలహా ఇవ్వడం ప్రారంభించారు. ఆస్ట్రేలియాపై మూడో వన్డేలో విరాటో కోహ్లీ హాఫ్ సెంచరీ చేసి విమర్శకుల నోళ్లను మూయించాడు.రాంచీ వన్డేలో విరాట్ కోహ్లీ 120 బంతుల్లో 7 సిక్సర్లు, 11 ఫోర్లతో 135 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌తో విరాట్ కోహ్లీ తదుపరి వన్డే ప్రపంచ కప్ ఆడిన తర్వాతే అంతర్జాతీయ క్రికెట్‌కు పూర్తిగా వీడ్కోలు చెబుతాడనేది దాదాపు స్పష్టమైంది.

## సీరియస్‌గా రోహిత్-గంభీర్ చర్చలు.. సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్..!



రాంచీలో జరిగిన తొలి వన్డేలో దక్షిణాఫ్రికాను 17 పరుగుల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్‌లో సీరియర్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అద్భుతంగా రాణించారు. విరాట్ సెంచరీతో కదం తొక్కగా.. రోహిత్ హాఫ్ సెంచరీ చేశాడు. మ్యాచ్‌కు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ముఖ్యంగా మాజీ కెప్టెన్ రోహిత్, జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కి సంబంధించిన ఫొటోలు ఇంటర్‌నెట్‌లో వెల్లువెత్తాయి. ఇద్దరు ఏదో విషయంపై సీరియస్‌గా మాట్లాడుకోవడం అందరి దృష్టి ఆకర్షించింది.వాస్తవానికి గత కొంతకాలంగా విరాట్, రోహిత్ ఫామ్ లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాంతో జట్టులో వారి స్థానంపై ప్రశ్నలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో రాంచీ మ్యాచ్‌లో విరాట్, రోహిత్ ఇద్దరూ మళ్లీ ఫామ్‌లోకి వచ్చారు. ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడి విమర్శకుల నోళ్లను మూయించారు. కోహ్లీ 120 బంతుల్లో 135 పరుగు చేయగా.. విరాట్ 51 బంతుల్లో 57 పరుగులు చేశాడు. కోహ్లీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌కి ఎంపికయ్యాడు. రాంచీలో తన కెరీర్‌లో 52వ సెంచరీ చేశాడుఇదిలా ఉండగా.. మ్యాచ్ అనంతరం కెమెరాల దృష్టి డ్రెస్సింగ్ రూమ్ వైపు మళ్లింది. రోహిత్, గంభీర్ ఇద్దరు తీవ్రంగా చర్చించారు. చర్చల సమయంలో ఇద్దరు తరుచూ సైగలు చేస్తూ.. తీవ్రమైన భావాలను వ్యక్తం చేస్తూ మాట్లాడుకోవడం కనిపించింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పలువురు యూజర్లు తమదైన శైలిలో స్పందించారు. ఇద్దరూ వ్యూహంపై చర్చించి ఉండవచ్చని ఓ యూజర్ స్పందించాడు. మరో యూజర్ రోహిత్ శర్మకు గౌతమ్ గంభీర్ క్షమాపణలు చెబుతున్నాడని.. మళ్లీ కెప్టెన్సీ బాధ్యతలు తీసుకోవాలని బలవంతం చేస్తున్నాడని కామెంట్ చేశాడు. రోహిత్ శర్మతో మాట్లాడుతున్నప్పుడు గౌతమ్ గంభీర్ చాలా విచారంగా కనిపిస్తున్నాడని మరొకరు స్పందించారు.ఇదిలా ఉండగా.. రాంచీ వన్డేలో టాస్ ఓడిన భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 349 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన దక్షిణాఫ్రికా జట్టుకు ఆదిలోనే ఎదురుదెబ్బ తలిగింది. కేవలం 11 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. అయితే, టెయిలెండర్స్ రాణించడంతో 49.2 ఓవర్లలో 332 పరుగులు చేసింది. కేవలం 17 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. మార్కో జాన్సెన్ 39 బంతుల్లో 70 పరుగులు, కార్బిన్ బాష్ 51 బంతుల్లో 67 పరుగులు చేశాడు. భారత్ తరఫున హర్షిత్ రాణాకు మూడు వికెట్లు, అర్ష్‌దీప్ సింగ్‌కు రెండు వికెట్లు దక్కాయి.

## రెండో వన్డేకి ముందు టీం ఇండియాకు గుడ్‌న్యూస్



మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా రాంచీ వేదికగా జరిగిన తొలి వన్డేలో టీం ఇండియా ఘన విజయం సాధించి సిరీస్‌లో 1-0 తేడాతో ఆధిక్యం సాధించిన విషయం తెలిసిందే. రెండో వన్డే రాయ్‌పూర్‌లో జరుగనుంది. ఈ మ్యాచ్‌కి ముందు భారత్‌కు గుడ్‌న్యూస్ వచ్చింది. గాయం కారణంగా సౌతాఫ్రికాతో జరిగిన రెండో టెస్ట్, తొలి వన్డేకి దూరమైన శుభ్‌మాన్ గిల్.. నెమ్మదిగా కోలుకుంటున్నాడని తెలిసింది. డిసెంబర్ 1న బెంగళూరులోని బిసిసిఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో గిల్ రిహాబ్ కార్యక్రమం ప్రారంభమైందని తెలుస్తోంది. ముంబైలో విస్తృత ఫిజియోథెరపి పూర్తి చేసిన గిల్, కుటుంబంతో కొద్ది రోజులు గడిపి.. ప్రస్తుతం బిసిసిఐ వైద్య బృందం పర్యవేక్షణలో ఉన్నాడని సమాచారం. వైద్యులు ప్రత్యేక ఫిట్‌నెస్ ప్రొగ్రామ్, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్ సిద్ధం చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. గాయం కారణంగా బ్యాటింగ్‌కి దూరమైన గిల్ త్వరలోనే తేలికపాటి నెట్ సెషన్స్‌లో పాల్గొనే అవకాశం ఉంది. అయితే ఈ వన్డే సిరీస్‌కి దూరమైన గిల్.. తిరిగి సౌతాఫ్రికాతో జరిగే టి-20 సిరీస్‌లో పాల్గొంటాడని సమాచారం

## రోకో విధ్వంసం.. గంభీర్‌కు ఇచ్చిపడేసిన కోహ్లీ సిస్టర్!

సౌతాఫ్రికాతో తొలి వన్డేలో భారత సీనియర్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ దుమ్మురేపారు. తమ బ్యాటింగ్‌తోనే విమర్శకుల నోరు మూయించారు. రోహిత్ శర్మ హాఫ్ సెంచరీతో సత్తా చాటితే.. విరాట్ కోహ్లీ సెంచరీతో చెలరేగాడు. ఈ ఇద్దరూ రెండో వికెట్‌కు 136 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. సీనియర్ ఆటగాళ్ల సూపర్ బ్యాటింగ్‌కు యువ బౌలర్ల అద్భుత ప్రదర్శన తోడవ్వడంతో ఈ మ్యాచ్‌లో టీమిండియా 17 పరుగుల తేడాతో విజయం సాధించిందిఈ విజయానంతరం విరాట్ కోహ్లీ సోదరి భావన కోహ్లీ సోషల్ మీడియా వేదికగా చేసిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఫొటోను పంచుకున్న భావన కోహ్లీ.. క్యాప్షన్‌గా 'ఎజఐజఐ' అని పేర్కొంది. తెలిసిన వారికి మాత్రమే అనే అర్థంలో ఈ పదాన్ని సోషల్ మీడియాలో ఉపయోగిస్తుంటారు. దాంతో గంభీర్‌ను ఉద్దేశించే భావన కోహ్లీ ఈ పోస్ట్ పెట్టిందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.కోహ్లీ, రోహిత్ ఆట గురించి గంభీర్‌కు అర్థమైందా? అని నేరుగా ప్రశ్నించకుండా ఇలా కోడ్ లాంగ్వేజ్‌లో పోస్ట్ చేసిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. 'ఈ రెండు సింహాలు జట్టులో ఉంటే ఏం జరుగుతుందో అర్థం చేసుకున్న వారికి తెలుసు. వారి గురించి తప్పుడు విమర్శలు చేసేవారికి ఇదే సమాధానం'అని భావన విమర్శకులకు చురకలంటించిందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.టెస్ట్, టీ20 ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నారు. 2027 వన్డే ప్రపంచకప్ ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే వారి వయసు, ఫామ్ నేపథ్యంలో ప్రపంచకప్ ఆడుతారా? అని విమర్శలకులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందేహాలకు రోహిత్, కోహ్లీ బ్యాట్‌తోనే బదులిచ్చారు.సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ పరాజయం అనంతరం విరాట్ కోహ్లీ సోదరుడు వికాస్ కోహ్లీ చేసిన పోస్ట్ కూడా తీవ్ర చర్చనీయాంశమైంది. 'ఆధిపత్యం చెలాయించాలనే చూస్తే ఇలానే జరుగుతుంది.'అని ఆయన పోస్ట్ చేయగా.. గంభీర్‌ను ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేశాడని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. తాజాగా సోదరి భావన కూడా సోషల్ మీడియా వేదికగా కోహ్లీకి మద్దతుగా పోస్ట్‌లు పెడుతుండటంతో అతని ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మైదానంలో కోహ్లీ దుమ్మురేపుతుంటే.. అతని కుటుంబం సోషల్ మీడియాలో అలజడి సృష్టిస్తోందని, విమర్శకులకు చావుదెబ్బ అని కామెంట్ చేస్తున్నారు.



# అల్పాహారంగా మొలకెత్తిన గింజలను తింటున్నారా?



మొలకెత్తిన గింజలు పోషక విలువలతో నిండిన ఆహారం. వీటిని ఆరోగ్యానికి ఒక అద్భుతమైన ఆహారంగా తీసుకుంటాం. ఇవి విటమిన్ అ, ఐ, ః, మినరల్స్, ప్రొటీన్లు, ఫైబర్‌లకు గొప్ప మూలం. ప్రాసెస్ సమయంలో గింజలలోని పోషకాలు పెరిగి, తేలికగా జీర్ణమయ్యే విధంగా మారతాయి. అల్పాహారంగా మొలకెత్తిన గింజలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, అతిగా తీసుకోవడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉండవచ్చు. మొలకెత్తిన గింజలతో ప్రయోజనాలు: మొలకెత్తిన గింజల్లో ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ సి, విటమిన్ కె, ఫోలేట్, ఇనుము వంటివి ఎక్కువగా ఉంటాయి. వీటిల్లో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. మొలకెత్తిన గింజల్లో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో అతిగా తినడం నిరుత్సాహపడుతుంది. మొలకెత్తిన గింజల్లో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచే మరియు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మొలకెత్తిన గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ముడతలు, మచ్చలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. ంశ్రీబనీ ఖీవజీట "రోజూ బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ తింటున్నారా? ఈ వార్నింగ్ మీకోసమే.!" దుష్ప్రభావాలు: కొంతమందికి మొలకెత్తిన గింజలకు అలర్జీ ఉండవచ్చు. అలర్జీ ఉన్నవారు మొలకెత్తిన గింజలు తినడం వల్ల చర్మం దురద, ఉబ్బరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు ఎదుర్కోవచ్చు. అతిగా మొలకెత్తిన గింజలు తినడం వల్ల కొంతమందికి జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఒకే రకమైన మొలకెత్తిన గింజలను అధికంగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన ఇతర పోషకాలు లభించకపోవచ్చు. మొలకెత్తిన గింజలను శుభ్రంగా కడగకపోతే బ్యాక్టీరియా సంక్రమణ వచ్చే అవకాశం ఉంది. తీసుకోవాల్సిన జాగ్రత్తలు. మొలకెత్తిన గింజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, అతిగా తీసుకోవడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉండవచ్చు. అందుకే, మితంగా తీసుకోవడం మంచిది. మొలకెత్తిన గింజలను తినే ముందు శుభ్రంగా కడగాలి. ప్రారంభంలో తక్కువ మొత్తంలో మొలకెత్తిన గింజలు తీసుకొని క్రమంగా పెంచుకోవాలి. ఒకే రకమైన మొలకెత్తిన గింజలను మాత్రమే తినకుండా, వివిధ రకాల మొలకెత్తిన గింజలను తీసుకోవడం మంచిది. అలర్జీ ఉన్నవారు మొలకెత్తిన గింజలను తీసుకోవడానికి ముందు వైద్యుని సలహా తీసుకోవాలి.

# పచ్చ పెసల గొప్పతనం తెలిస్తే మీ డైట్‌లో చేర్చుకోకుండా ఉండలేరు.!

పచ్చ పెసలు భారతీయ ఆహార సంస్కృతిలో ముఖ్యమైన భాగంగా ఉంటాయి. ఇవి రుచికరమైన ఆహారమే కాదు, ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. ప్రొటీన్లు, పీచు, ఖనిజాలు, విటమిన్లు పుష్కలం. ఇవి శరీరానికి సమగ్ర పోషణను అందిస్తాయి. న్యూట్రిషన్‌తో నిండిన ఆహారంగా, ఆరోగ్యకరమైన జీవితానికి ఎంతో దోహదపడతాయి. పచ్చ పెసలను క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించవచ్చు 1. ప్రొటీన్ సమృద్ధి :పచ్చ పెసలు ప్రొటీన్ యొక్క సమృద్ధి శ్రోత. ఇది శరీర కణాల నిర్మాణం, మరమ్మతులకు ఉపయోగపడుతుంది. మాంసాహారాన్ని తీసుకోని వాళ్లకు ప్రొటీన్ అవసరాలను తీర్చడానికి ఇది ఉత్తమమైన ఆహారంగా పనిచేస్తుంది."రోజూ బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ తింటున్నారా? ఈ వార్నింగ్ మీకోసమే.!"2. జీర్ణశక్తిని పెంచుతుంది :పచ్చ పెసలలో అధికంగా ఉండే పీచు జీర్ణవ్యవస్థను శుభ్రపరచి, మంచి జీర్ణక్రియకు దోహదం చేస్తుంది. మలబద్ధకం సమస్యను తగ్గించడానికి పచ్చ పెసలు ఉపయోగపడతాయి. 3. బరువు నియంత్రణ :పచ్చ పెసలు తేలికగా జీర్ణమయ్యే ఆహారం. ఇవి తక్కువ క్యాలరీలు కలిగి ఉండటంతో బరువు తగ్గించుకోవాలనుకునే వారి ఆహారంలో పచ్చ పెసలను చేర్చవచ్చు. ఇవి ఆకలి తగ్గించి, తృప్తిని కలిగిస్తాయి. 4. గుండె ఆరోగ్యం :పచ్చ పెసలలో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉండటం వల్ల ఇవి గుండెకు చాలా మంచివి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో, చెడు కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడతాయి. దీని వల్ల గుండె సంబంధిత వ్యాధుల రిస్క్ తగ్గుతుంది. పొట్లకాయ తిన్న వెంటనే గుడ్లు, పెరుగు తింటే ఏమవుతుంది? 5. డయాబెటిస్ నియంత్రణ:పచ్చ పెసలు గ్లైసేమిక్ ఇండెక్స్ తక్కువగా కలిగి ఉంటాయి. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఇది సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారు పచ్చ పెసలను తీసుకోవడం ద్వారా గ్లూకోజ్ స్థాయిలు అదుపులో ఉంచవచ్చు. 6. చర్మానికి మెరుగైన ఆరోగ్యం :పచ్చ పెసలలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి చర్మానికి మిలమిలలును అందిస్తాయి. పచ్చ పెసల ముద్దను ముఖానికి పూస్తే మొటిమలు, చర్మపు ముడతలు తగ్గుతాయి. ఇది సహజమైన ఫేస్ ప్యాక్‌గా పనిచేస్తుంది. 7. శక్తి పెంపు:పచ్చ పెసలు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇవి తినడం ద్వారా అలసట తగ్గి శక్తి నింపబడుతుంది. రోజువారీ దినచర్యల్లో శక్తివంతంగా ఉండటానికి ఇవి మంచి ఆహారంగా పనిచేస్తాయి."ఊదలు తింటే ఊబకాయం పరార్!.. ఇలా ట్రై చేస్తే చాలు..!"8. ఎముకల బలానికి :పచ్చ పెసలలో కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉన్నందువల్ల ఇవి ఎముకల బలానికి సహాయపడతాయి. ఇది ఆస్టియోపోరోసిస్ వంటి ఎముక సమస్యల రిస్క్‌ను తగ్గిస్తుంది. 9. రోగనిరోధక శక్తి పెంపు :పచ్చ పెసలలో ఉండే విటమిన్ అ మరియు ఇతర యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇది శరీరాన్ని వివిధ రకాల వైరస్‌లు, బ్యాక్టీరియా సంక్రమణల నుంచి కాపాడుతుంది. 10. గర్భిణీ స్త్రీలకు అనుకూలం :గర్భిణీ స్త్రీల కోసం పచ్చ పెసలు మంచి ఆహారంగా పరిగణించబడతాయి. ఇవి ఐరన్ మరియు ఫోలేట్‌ను అందిస్తాయి, ఇవి గర్భంలో ఉన్న శిశువు ఆరోగ్యం కోసం చాలా ముఖ్యమైనవి. పచ్చ పెసలు వంటలో వినియోగంపచ్చ పెసలను మొలకెత్తిన రూపంలో లేదా ఉడికించిన రూపంలో తీసుకోవచ్చు. పెసర పప్పు, పెసరట్టు, పెసలతో కూరలు , సలాడ్లు వంటి వివిధ రకాలుగా వీటిని ఆహారంలో చేర్చుకోవచ్చు. పిండి లాంటి పదార్థాలకు పచ్చ పెసలు మిశ్రమంగా చేస్తే ఆరోగ్యకరమైన ఆహారంగా మారుతుంది.



# పచ్చిగా తినకూడని ఆహారాలు ఇవే.. పొరపాటున తిన్నారో మీ పని అంతే!

ప్రతిరోజూ మనం తినే ఆహారంలో కొన్ని పదార్థాలను పచ్చిగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం కావచ్చు. ఇవి జీర్ణ సమస్యలు, ఆహార విషప్రయోగం వంటి అనేక సమస్యలకు కారణమవుతాయి. వీటిని ఉడికించడం లేదా ప్రాసెస్ చేయడం అవసరం. పచ్చిగా తినకూడని ముఖ్యమైన ఆహారాలు , వాటి ప్రభావాల గురించి వివరంగా తెలుసుకుందాం. 1. పచ్చి గుడ్లు : పచ్చి గుడ్లలో సెల్మోనెల్లా అనే బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంటుంది. ఇది ఆహార విషప్రయోగానికి దారితీస్తుంది. సాల్మొనెల్లా బ్యాక్టీరియా వల్ల జ్వరం, పొట్ట నొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపించవచ్చు. గుడ్లను సరైన ఉష్ణోగ్రత వద్ద ఉడికించడం ద్వారా ఈ ప్రమాదాన్ని నివారించవచ్చు. ంశ్రీబనీ ఖీవజీట "రోజూ బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ తింటున్నారా? ఈ వార్నింగ్ మీకోసమే.!" 2. పచ్చి మాంసం: పచ్చి మాంసంలో పరాన్నజీవులు ఉండే అవకాశం ఉంది. ఇవి జీర్ణవ్యవస్థకు హాని కలిగిస్తాయి. పచ్చి మాంసం తినడం వల్ల టేప్‌వార్మ్‌లు, రౌండ్‌వార్మ్‌లు వంటి పరాన్నజీవులు శరీరంలోకి ప్రవేశించే ప్రమాదం ఉంటుంది. పచ్చి చేపల్లో పారా సైట్స్ , బాక్టీరియా ఉండే అవకాశం ఉంది. ఈ ఆహారం సరైన విధంగా ఉడికించకపోతే జీర్ణ సమస్యలు, ఆహార విషప్రయోగం జరుగుతుంది. 3. ముల్లంగి, పనసకాయలు : ఈ కూరగాయల్ని పచ్చిగా



తినడం వల్ల గ్యాస్ , కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి. ముల్లంగిలో గోయిట్రోజెన్స్ అనే పదార్థం ఉంటుంది, ఇది థైరాయిడ్ పనితీరును దెబ్బతీస్తుంది. 4. పచ్చి ఆలూ, టమోటాలు: అన్నింటికీ అంతగా కనిపించని సొలానిన్ అనే టాక్సిన్ పచ్చి ఆలూ, పచ్చి టమోటాల్లో ఉంటుంది. ఇది నరాల సమస్యలు, వికారం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలకు కారణమవుతుంది. "పొట్లకాయ తిన్న వెంటనే గుడ్లు, పెరుగు తింటే ఏమవుతుంది?" 5. పచ్చి బీన్స్: పచ్చిగా తినే బీన్స్ లేదా కదలిపప్పు హైడ్రోజనిక్ యాసిడ్ కలిగి ఉండే అవకాశం ఉంది. పచ్చి బీన్స్ తినడం వల్ల వికారం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తాయి. పప్పులను చక్కగా ఉడికించి తీసుకోవడం మంచిది. 6. పాలకూర : పచ్చి పాలకూరలో ఆక్సలేట్ ఎక్కువగా ఉంటుంది. ఇది కిడ్నీ రాళ్లను , మలబద్ధకాన్ని కలిగిస్తుంది. దీనిని తగిన విధంగా వండుకోవడం లేదా ఉడికించుకోవడం ద్వారా మేలవుతుంది. 7. పప్పు గింజలు : కొన్ని రకాల గింజలు పచ్చిగా తింటే అలర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే, కొన్ని గింజలలో యాంటీన్యూట్రియెంట్స్ ఉంటాయి. ఇవి శరీరం ఆహారాన్ని సరిగ్గా శోషించుకోకుండా నిరోధిస్తాయి.'ఖాళీ కడుపుతో జీడిపప్పు తింటున్నారా? " ఎందుకు పచ్చిగా తినకూడదు? పచ్చి ఆహారంలో హానికరమైన బ్యాక్టీరియా ఉండే అవకాశం ఎక్కువ. ఈ బ్యాక్టీరియా వల్ల ఆహార విషం, జ్వరం, విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలు వస్తాయి. పచ్చి మాంసం, చేపల్లో పరాన్నజీవులు ఉండే అవకాశం ఉంది. ఈ పరాన్నజీవులు శరీరంలోకి ప్రవేశించి అనేక రకాల అనారోగ్య సమస్యలకు కారణమవుతాయి. కొన్ని ఆహార పదార్థాలలో విషపదార్థాలు ఉంటాయి. ఈ విషపదార్థాలు పచ్చిగా తింటే శరీరానికి హాని కలిగిస్తాయి. కొన్ని ఆహార పదార్థాలను పచ్చిగా తింటే జీర్ణవ్యవస్థ సరిగ్గా పనిచేయదు. దీని వల్ల వికారం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు వస్తాయి. జాగ్రత్తలు: పచ్చిగా తినకూడని ఆహారాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే, ఈ ఆహారాలను తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే, ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారాన్ని సరిగ్గా ఉడికించి తినడం చాలా ముఖ్యం. కూరగాయలు, ఇతర పదార్థాలను తినే ముందు సరైన రీతిలో శుభ్రపరచడం ముఖ్యం. ఆహార పదార్థాలను తగిన ఉష్ణోగ్రత వద్ద ఉడికించడం ద్వారా టాక్సిన్లను తొలగించవచ్చు. గుడ్లు, చేపలు, మరియు మాంసం వంటి ఆహార పదార్థాలను సరైన విధంగా ఉడికించడం ఆరోగ్యానికి చాలా మంచిది.

# పచ్చి పాలు ఎందుకు తాగకూడదో తెలుసా..?

పచ్చి పాలు అంటే పాశ్చరైజేషన్ ప్రక్రియకు గురికాని పాలు. అంటే వేడి చేయకుండా నేరుగా పశువు నుండి పితికే పాలు. కొంతమంది ఈ పాలు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని నమ్ముతారు. అయితే, పచ్చి పాలు తాగడం వల్ల కలిగే ప్రమాదాల గురించి కూడా తెలుసుకోవడం ముఖ్యం. పచ్చి పాల వల్ల కలిగే ప్రయోజనాలు (సాధారణ నమ్మకాలు) అధిక పోషకాలు: పాశ్చరైజేషన్ ప్రక్రియలో కొన్ని పోషకాలు నాశనమవుతాయి. కాబట్టి పచ్చి పాలలో పాశ్చరైజ్డ్ పాల కంటే ఎక్కువ పోషకాలు ఉంటాయని నమ్ముతారు. ముఖ్యంగా విటమిన్లు మరియు ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయని భావిస్తారు. " శృంగారం తర్వాత అందరు చేసే తప్పులు ఇవే..!" ప్రతిరోధక శక్తి పెరుగుదల: పచ్చి పాలలో ఉండే ప్రోబయోటిక్స్ జీర్ణవ్యవస్థను మెరుగుపరచి, రోగ నిరోధక శక్తిని పెంచుతాయని నమ్మకం. ఎముకల ఆరోగ్యం: పచ్చి పాలలో కాల్షియం అధికంగా ఉండటం వల్ల ఎముకలను బలపరుస్తుందని భావిస్తారు. ఆటో ఇమ్యూన్ వ్యాధుల నివారణ: కొందరు పచ్చి పాలలో ఉండే కొన్ని పదార్థాలు ఆటో ఇమ్యూన్ వ్యాధులను నివారిస్తాయని నమ్ముతారు. పచ్చి పాలు తాగడం వల్ల కలిగే ప్రమాదాలు పచ్చి పాలలో సాల్మొనెల్లా, ఈ.కోలి, లిస్టీరియా వంటి హానికరమైన బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంటుంది. ఈ బ్యాక్టీరియా వల్ల ఆహార విషం, గర్భస్రావం, మెదడు వాపు వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. పచ్చి పాల ద్వారా కొన్ని వైరస్‌లు కూడా వ్యాపించే అవకాశం ఉంటుంది. పాశ్చరైజేషన్ ప్రక్రియ ద్వారా పాలలో



ఉండే హానికరమైన జీవులు నాశనమవుతాయి. పచ్చి పాలు తాగడం వల్ల ఈ జీవులు శరీరంలోకి ప్రవేశించి అనారోగ్య సమస్యలకు కారణమవుతాయి. ముఖ్యమైన విషయం: పచ్చి పాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి అధికారికంగా నిరూపించబడిన శాస్త్రీయ ఆధారాలు చాలా తక్కువ. అయితే, పచ్చి పాలు తాగడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అనేక అధ్యయనాలు నిర్వహించబడ్డాయి. కాబట్టి ఆరోగ్య నిపుణులు పచ్చి పాలు తాగడానికి సలహా ఇవ్వరు. పచ్చి పాలు తాగడం వల్ల కలిగే ప్రయోజనాల కంటే ప్రమాదాలే ఎక్కువ. కాబట్టి ఆరోగ్యం కోసం పాశ్చరైజ్డ్ పాలను తాగడమే మంచిది. ఏదైనా సందేహం ఉంటే మీ వైద్యుడిని సంప్రదించండి.

# ఖాళీ కడుపుతో జీడిపప్పు తింటున్నారా?

జీడిపప్పులు పోషకాల గని. వీటిలో ప్రొటీన్లు, ఫైబర్, మంచి కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఖాళీ కడుపుతో జీడిపప్పులు తినడం వల్ల శరీరానికి అనేక రకాలుగా లాభాలు చేకూరుతాయి. అయితే, ఏదైనా ఆహారాన్ని అధికంగా తీసుకోవడం వల్ల కూడా కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే, ఏదైనా ఆహారాన్ని తీసుకోవడానికి ముందు మీ వైద్యుని సలహా తీసుకోవడం మంచిది. ఆరోగ్య ప్రయోజనాలు జీడిపప్పులో ఉండే కార్బోహైడ్రేట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి త్వరిత శక్తిని అందిస్తాయి. ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల ఈ శక్తి మరింత త్వరగా అందుతుంది. దీనిలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచి , చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. జీడిపప్పులో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో అతిగా తినడం నిరుత్సాహపడుతుంది. దీంట్లో ఉండే కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. ఇవి ఎముకలను బలపరుస్తాయి. జీడిపప్పులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. "రోజూ బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ తింటున్నారా? ఈ వార్నింగ్ మీకోసమే.!" అంతే కాకుండా జీడిపప్పులో ఉండే మెగ్నీషియం ఇన్సులిన్ సామర్థ్యాన్ని పెంచుతుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దీనిలోని ప్రొటీన్లు పుష్కలంగా ఉండటం వల్ల కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది. జీడిపప్పులో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో సహాయపడతాయి. ప్రతి రోజు ఎన్ని జీడిపప్పులు తినాలి? సాధారణంగా, ఒక ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు 20-30 గ్రాముల జీడిపప్పులు తినవచ్చు. మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి ఈ మొత్తం మారవచ్చు. అయితే జీడిపప్పుకు అలర్జీ ఉన్నవారు జీడిపప్పును తీసుకోకూడదు. బరువు పెరగడానికి ప్రయత్నిస్తున్నవారు జీడిపప్పును



అధికంగా తీసుకోకూడదు. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు జీడిపప్పును తీసుకోవడానికి ముందు వైద్యుని సలహా తీసుకోవాలి. ఖాళీ కడుపుతో జీడిపప్పు తినడం వల్ల కడుపులో మంట లేదా అజీర్తి వచ్చే అవకాశం ఉంది. దీన్ని అధికంగా తీసుకోవడం వల్ల కొవ్వు పెరగడానికి దారితీస్తుంది. ఏదైనా ఆహారాన్ని తీసుకోవడానికి ముందు మీ వైద్యుని సలహా తీసుకోవడం మంచిది. ఖీవఈనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ " లివర్ ఆరోగ్యాన్ని కాపాడే సూపర్ ఫుడ్స్ ఇవే! " ఖనీలివతీవట ఃఎ జీడిపప్పు ఆరోగ్యకరమైన ఆహారం. కానీ, ఏదైనా ఆహారాన్ని అధికంగా తీసుకోవడం వల్ల కూడా కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే, సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం.




# "భూత శుద్ధి పద్ధతి"లో సమంత రెండో పెళ్లి.. ప్రత్యేకత ఇదే!



ప్రముఖ స్టార్ హీరోయిన్ సమంత ఇన్ని రోజులు ప్రముఖ బాలీవుడ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో రిలేషన్ లో ఉంది అంటూ వార్తలు రాగా.. వాటిని తాజాగా ఆమె కన్ఫామ్ చేసింది. ఈరోజు ఉదయం కోయంబత్తూర్ లోని ఈషా యోగ సెంటర్ సమీపంలో ఉన్న లింగ భైరవి సన్నిధిలో డైరెక్టర్ రాజ్ తో ఏడు అడుగులు వేసి ఈ విషయాన్ని అభిమానులతో పంచుకుంది. ముఖ్యంగా తమ పెళ్ళికి సంబంధించిన ఫోటోలను సమంత తన ఇంస్టాగ్రామ్ ఖాతా ద్వారా షేర్ చేస్తూ.. తన రెండో పెళ్లి విషయాన్ని అఫీషియల్ గా ప్రకటించింది సమంత. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నూతన జంటకు అభిమానులు, సినీ సెలబ్రిటీలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇకపోతే సమంత చేసుకుంది మామూలు పెళ్లి కాదు..ఇక్కడ కనివిని ఎరుగని రీతిలో "భూత శుద్ధి పద్ధతి"లో వివాహం చేసుకుంది అని తెలిసి అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఏంటి ఈ భూత శుద్ధి పద్ధతి.. ?ఎందుకు ఈ పద్ధతిలో సమంత వివాహం చేసుకుంది? అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే సమంత భూత శుద్ధి పద్ధతిలో వివాహం చేసుకుంది అంటూ అందుకు సంబంధించిన విషయాలను తెలియజేస్తూ.. నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేసింది ఈశా ఫౌండేషన్. ఈ మేరకు లింగ భైరవి సన్నిధిలో వివాహం చేసుకోవడానికి గల కారణాన్ని.. అలాగే భూత శుద్ధి పద్ధతిలో ఎందుకు వివాహం చేసుకుంది అనే విషయాన్ని ఈశా ఫౌండేషన్ ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది. అసలు ఈశా ఫౌండేషన్ విడుదల చేసిన ప్రకటనలో ఏముంది అనే విషయానికొస్తే.. "కోయంబత్తూర్ లోని ఈశా యోగా కేంద్రం వద్ద ఉన్న లింగ భైరవి సన్నిధిలో సమంత – రాజ్ నిడిమూరు సోమవారం ఉదయం పవిత్రమైన భూత శుద్ధి వివాహం చేసుకున్నారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగిన ఈ వేడుకను అనాదిగా వస్తున్న యోగా సాంప్రదాయం ప్రకారం నిర్వహించడం విశేషం.ఆలోచనలు , భావోద్వేగాలు, భౌతికతకు అతీతంగా దంపతుల మధ్య లోతైన బంధాన్ని ఏర్పరచడానికి రూపొందించిన విశిష్టమైన పవిత్ర ప్రక్రియ ఈ భూత శుద్ధి వివాహం. ముఖ్యంగా ఈ వివాహ ప్రక్రియ వధూవరుల శరీరంలోని పంచభూతాలను శుద్ధి చేస్తుంది. వారి దాంపత్య ప్రయాణంలో శ్రేయస్సు, సామరస్యం, ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా.. ఆ దేవి అనుగ్రహాన్ని ప్రసాదిస్తుంది" అంటూ ఈశా ఫౌండేషన్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేసింది.



# గుణశేఖర్ యుఫోరియా సైలెన్స్ రీజన్ ఏంటి..?

టాలీవుడ్ లో సీనియర్ స్టార్ డైరెక్టర్స్ లో గుణశేఖర్ ఒకరు. తెలుగు స్టార్స్ తో పనిచేసిన అనుభవంతో పాటు సినిమా మీద ఆయనకు ఉన్న పట్టు ఎలాంటిదో ఆయన తీసిన సినిమాలను చూస్తే అర్ధమవుతుంది. ఎన్టీఆర్ తో బాల రామాయణం తీసిన గుణశేఖర్ మహేష్ తో ఒక్కడు లాంటి సూపర్ హిట్ అందుకున్నారు. ఆయన తీసిన సొగసు చూడతరమా సినిమాకు ఇప్పటికీ చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు. ఐతే ఒక్కడు తర్వాత స్టార్ డైరెక్టర్ రేంజ్ కి వెళ్లిన ఆయన ఆ తర్వాత సినిమాల్లో ఆశించిన రిజల్ట్ అందుకోలేదు. అనుష్కతో గుణశేఖర్ రుద్రమదేవి.. అనుష్కతో రుద్రమదేవి సినిమా తీసి పర్వాలేదు అనిపించుకున్నారు గుణశేఖర్. అప్పటికే అరుంధతి లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలు చేసింది కాబట్టి రుద్రమదేవి మీద భారీ అంచనాలు ఉన్నా సినిమా మాత్రం జస్ట్ ఓకే అనిపించుకుంది. ఐతే ఆ తర్వాత ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ అంటే దాదాపు 8 ఏళ్లు గ్యాప్ తీసుకుని శాకుంతలం సినిమా తీశారు గుణశేఖర్. సమంత లీడ్ రోల్ లో నటించిన శాకుంతలం సినిమా ప్రేక్షకులను మెప్పించలేదు. ఐతే ఆ సినిమా వచ్చి రెండేళ్లు అవుతుంది. ఐతే ఆమధ్య గుణశేఖర్ యుఫోరియా అంటూ ఒక సినిమా ప్రకటించారు. యంగ్ టీం తో గుణశేఖర్ ఒక డిఫరెంట్ కథతో రాబోతున్నారు. గుణశేఖర్ డైరెక్ట్ చేస్తున్న యుఫోరియా సినిమాను నీలిమ గుణ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో భూమిక, సారా అర్జున్, నాజర్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. ఐతే ఈసారి థ్రిల్లర్ కథతో వస్తున్నారు గుణశేఖర్. థ్రిల్లర్ కథాంశంతో యుఫోరియా.. ప్రస్తుతం ఆడియన్స్ అంతా కొత్తదనం కోరుతున్నారు కాబట్టి గుణశేఖర్ కూడా యుఫోరియాతో ఒక కొత్త అటెంప్ట్ చేస్తున్నారని తెలుస్తుంది. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, డ్రగ్స్ ఇష్యూపై థ్రిల్లర్ కథాంశంతో



యుఫోరియా వస్తుందని తెలుస్తుంది. ఐతే అప్పట్లో యుఫోరియా టీజర్ తో వచ్చిన గుణశేఖర్ అండ్ టీం మళ్లీ సైలెంట్ అయ్యారు. సినిమా సైలెంట్ గా పూర్తి చేసి రిలీజ్ టైం లో ప్రమోషన్స్ చేసే ప్లానింగ్ ఉందని టాక్. తెలుస్తున్న సమాచారం ప్రకారం డిసెంబర్ 25 క్రిస్ మస్ రేసులో యుఫోరియాని రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారట. సో ఆల్రెడీ డిసెంబర్ వచ్చేసింది కాబట్టి యుఫోరియా టీం ప్రమోషన్స్ మొదలు పెడితే బెటర్ అని చెప్పొచ్చు. గుణశేఖర్ ఈ యుఫోరియాతో తన కంబ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. మరి ఈ యుఫోరియా నిజంగానే ఆడియన్స్ ని ఏ రేంజ్ లో థ్రిల్ చేస్తుందో చూడాలి. డిసెంబర్ లో క్రిస్ మస్ కి ఈసారి ఇంట్రెస్టింగ్ సినిమాలు ఉన్నాయి వాటిలో ఏది ప్రేక్షకుల చేత సూపర్ అనిపించుకుంటుందో చూడాలి.

# బిగ్ బాస్ 9.. నామినేషన్స్ లో ఎవరెవరు ఉన్నారంటే..?

బిగ్ బాస్ సీజన్ 9లో 13వ వారం నామినేషన్స్ ప్రక్రియ ఈరోజు జరగబోతుంది. ఐతే చివరి మూడు వారాలే బిగ్ బాస్ సీజన్ 9 ఉంది కాబట్టి ఒక్కొక్కరు కూడా తమ ఆటని స్పీడ్ పెంచారు. తమ తోటి హౌస్ మేట్స్ కి టఫ్ ఫైట్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. 12వ వారం దివ్యా ఎలిమినేషన్ తో హౌస్ లో కేవలం ఎనిమిది మంది మాత్రమే ఉన్నారు. వీరిలో ఆరుగురు హౌస్ మేట్స్ ఈ వారం నామినేషన్స్ లో ఉన్నట్టు తెలుస్తుంది. వారిలో భరణి, సుమన్ శెట్టి, సంజన, తనూజ, రీతు, డీమాన్ పవన్ ఉన్నారు. ఇద్దరు సేఫ్ అవ్వగా మిగిలిన ఆరుగురు నామినేషన్స్ లో.. సంజనని భరణి నామినేట్ చేయగా.. రీతూని ఇమ్మాన్యుయెల్ నామినేట్ చేశాడు. డీమాన్ పవన్ ని కూడా భరణి నామినేట్ చేశాడు. ఐతే ముందు భరణి నామినేషన్స్ లో లేకపోవడంతో కెప్టెన్ కళ్యాణ్ డైరెక్ట్ నామినేషన్ వల్ల అతను నామినేషన్స్ లోకి వచ్చాడని తెలుస్తుంది. సో అలా



ఈ వారం హౌస్ లో ఉన్న వారిలో కళ్యాణ్ కెప్టెన్ అవ్వడం వల్ల అతను.. ఇమ్మాన్యుయెల్ ని ఎవరు నామినేట్ చేయకపోవడం వల్ల అతను ఇద్దరు సేఫ్ అవ్వగా మిగిలిన ఆరుగురు నామినేషన్స్ లో ఉన్నారు. సీజన్ 9లో 13వ వారం నామినేషన్స్ ఎవరైతే నామినేట్ చేయాలని అనుకుంటున్నారో వారి తలపై ఇచ్చిన బాటిల్స్ పగలకొట్టాలి. ఐతే ఈ నామినేషన్స్ లో రీతు వర్సెస్ ఇమ్మాన్యుయెల్ భారీ మాటల యుద్ధం జరిగినట్టు తెలుస్తుంది. సుమన్ శెట్టి కూడా రీతుతో వాదన దిగాడని టాక్. భరణి తన మెడిసిన్స్ దాచిన కారణంతో సంజన మీద ఫైర్ అయ్యాడని తెలుస్తుంది. టాప్ 8 టాప్ 5 ఎవరు.. మొత్తానికి హౌస్ లో అంతా కూడా ఎవరి టార్గెట్ వారు ఫిక్స్ చేసుకుని ఆట ఆడుతున్నారు. ఇక టాప్ 8 నుంచి మరో ముగ్గురు ఎలిమినేట్ అయితే టాప్ 5 ఉంటారు. ఈ చివరి 3 ఎలిమినేషన్స్ లో తాము ఉండకూడదు అనే ఉద్దేశ్యంతో హౌస్ మేట్స్ అంతా కూడా ఫైట్ చేస్తున్నారు. ఈ వారం ఎలాగు కెప్టెన్సీ ఫైట్ ఉండదు.. కేవలం టికెట్ టు ఫినాలే ఉంటుంది. అది ఎవరు గెలుస్తారన్నది చూడాలి. బిగ్ బాస్ సీజన్ 9లో టాప్ 5 ఎవరన్నది ఇప్పటికే ఆడియన్స్ ఒకటి ఫిక్స్ అయ్యారు. దాని ప్రకారంగానే ఓటింగ్ జరుగుతుంది. ఐతే మిగిలిన ముగ్గురిలో కూడా కొంత శాతం పాజిబిలిటీ ఉంది. ఐతే ఈ 3 వారాలు వారు ఆడే ఆటని బట్టి ఆ పొజిషన్స్ మారే ఛాన్స్ ఉంటుంది. అందుకే ఇక ఈ వారం నామినేషన్స్ నుంచే ఆట నెక్స్ట్ లెవెల్ హీటెక్కించే ప్రయత్నం చేశారు.

# రిలీజ్ కు ముందే మరో రెండు బ్లాస్ట్ లా?

'అఖండ 2' మరో నాలుగు రోజుల్లో ప్రేక్షకుల ముందకు రాబోతుంది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతున్న బాలయ్య తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇది. ఉత్తరాదిలో సినిమా మంచి వసూళ్లు సాధిస్తుందని అంచనాలున్నాయి. అందుకు తగ్గట్టే సినిమా నుంచి రిలీజ్ అయిన ప్రతీ ప్రచార చిత్రం అంతకంతకు మంచి హైప్ తీసుకొచ్చింది. ప్రాజెక్ట్ మొదలైన నాటి నుంచి ఇప్పటి వరకూ సినిమాపై ఎక్కడా హైప్ తగ్గలేదు. ప్రచార చిత్రాలు ..లిరికల్ సాంగ్స్ ప్రతీది ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. తాజాగా ఆ అంచనాలను రెట్టింపు చేసేలా ఇప్పుడు ఏకంగా జ్యూక్ బాక్స్ ని రిలీజ్ చేసారు. సినిమాలో మొత్తం తొమ్మిది పాటలున్నాయి. కొంత కాలంగా ఆడియో రిలీజ్ ఈవెంట్లకు బధులు ప్రీ రిలీజ్ పేరుతో ఈవెంట్లు జరగడంతో? ఆడియో హైలైట్ అవ్వడం లేదు. అంతకు ముందే లిరికల్ సింగిల్స్ రిలీజ్ చేయడంతో? బిగ్ సీడీలు లాంటివి కనిపించలేదు. మారిన ట్రెండ్ కు అనుగుణంగా ప్రచారం జరుగుతోంది. తాజాగా 'అఖండ2 ' కంప్లీట్ జ్యూక్ బాక్స్ ను మార్కెట్లో అందుబా టులోకి వచ్చేసింది. ఇప్పటికే 'థాండవం' , వచ్చింది. ప్రీమియర్‌కి ముందుగా జూక్‌బాక్స్ నుండి ఒకటి లేదా రెండు ట్రాక్స్‌లను లిరికల్ వీడియోలుగా విడుదల చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది. సినిమా రిలీజ్ కు ముందు రిలీజ్ అయితే అవి మ్యూజిక్ ప్రియులకు కనెక్ట్ అయితే? రిలీజ్ తర్వాత కలిసొస్తుందన్నది మేకర్స్ ప్లాన్ కావొచ్చు. ఈసినిమాకి పాటలు రచించిన వారు..వాటిని ఆలపించిన వారు వీరే.. కల్యాణ్ చక్రవర్తి రచించిన 'అఖండ తాండవం' పాటను సర్వేపల్లి సిస్టర్స్ ఆలపించారు. ఇంకా అధ్వితీయ వొజ్జల రచించిన 'గంగాధర శంకర' పాటను ఎస్. ఐశ్వర్య, ఎస్. సౌందర్య, శృతి రంజని పాడారు. 'శివ శివ' పాటను కల్యాణ్ చక్రవర్తి రచించగా గొట్టే కణకవ్వ, శృతి రంజని ఆలపించారు. 'హర హర' పాటను ఎస్.పి. చరణ్, శ్రీ కృష్ణ పాడారు.'శంకర శంకర' గీతాన్ని వి. ఎం. మహాలింగమ్, దివ్య కుమార్, దీపక్ బ్లూ, అరుణ్ కౌండిన్య ఆలపించారు.




'శంభో' పాటను ఆద్వతీయ వొజ్జల రచించగా, ఎస్. ఐశ్వర్య, ఎస్. సౌందర్య తో పాటు వొజ్జల పాడారు.'అఖండ హిందువం' పాటను నాగ గురునాధశర్మ రంచిచగా, సర్వెపల్లి సిస్టర్స్ పాడారు. 'హే తాండవం' పాటను శంకర్ మహాదేవన్, కైలాస్ ఖేర్, దీపక్ బ్లూ ఆలపించగా, 'జాజికయ' పాటను కాసర్య శ్యాం రచించగా బ్రిజేష్ సందిల్య, శ్రేయా ఘోషాల్ పాడారు.

# పెళ్లిపై యువతకు జయాబచ్చన్ సలహా.. పెళ్లి ఢిల్లీ లడ్డూ వంటిదంటూ!

జయాబచ్చన్.. ప్రముఖ నటిగా, రాజకీయ నాయకురాలిగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న ఈమె.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ పలు రకాల విషయాలపై స్పందిస్తూ ఉంటారు. అంతేకాదు సమాజానికి సంబంధించిన పలు అంశాలపై కూడా స్పందించే ఈమె.. తాజాగా పెళ్లి గురించి యువతకు ఇచ్చిన సలహాలు విని అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పెళ్లి అనేది ఢిల్లీ లడ్డూ వంటిది అని.. తిన్నా తినకపోయినా సమస్యే అంటూ చెప్పి అందరిని ఆలోచింపజేశారు జయాబచ్చన్. మరి జయాబచ్చన్ యువతకు పెళ్లి విషయంలో ఏ విధంగా సలహాలు ఇచ్చారు అనే విషయం ఇప్పుడు చూద్దాం. తాజాగా "వి ది విమెన్"అనే కార్యక్రమంలో పాల్గొన్న జయా బచ్చన్ తన మనవరాలు నవ్యా నవేలి నందా పెళ్లి గురించి మాట్లాడారు. జయా బచ్చన్ మాట్లాడుతూ.."నేటితరం పిల్లలకు మనం ఎలాంటి సలహాలు ఇవ్వలేము. ఒకప్పటితో పోల్చుకుంటే పరిస్థితులు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**